# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 17, జనవరి 2025 | 16 పేజీలు




## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా





2 లో..

# రేషన్‌కు పరేషాన్..

- పూర్తికాని కులగణనతో కొత్త కార్డుకు లింకు
- ప్రభుత్వ ప్రకటనపై విమర్శల వెల్లువ
- పూర్తయిన సర్వే 70 నుంచి 80 శాతమే
- సర్వే డాటా నేటికీ వెల్లడించని సర్కార్
- దానితో లింక్ పెట్టడమంటే కోతలకేనా?

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త: కులగణన సర్వేతో కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం లింక్ పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్‌కార్డుల జారీలో కొర్రీలు, కోతలు పెట్టేందుకే ప్రభుత్వం ఈ పని చేసిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కులగణన సర్వే వివరాల ఆధారంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం రెండు రోజుల క్రితం విధివిధానాలు జారీ చేసింది. ప్రభుత్వ తీరుపై ప్రజలు, రాజకీయవర్గాల్లో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్‌కార్డులకు దరఖాస్తు విధా నం తీసేయడం, కులగణన వివరాలకు లింక్ పెట్టడం అనుమానాలకు తావిస్తున్నది.ప్రభుత్వానికి రేషన్‌కార్డులు ఇచ్చే ఉద్దేశం ఉందా అని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కులగణన పూర్తి కాలేదని ప్రభుత్వమే చెబుతున్నది. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కులగణన **96** శాతం పూర్తయిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవ లెక్కల ప్రకారం **7080** శాతమే సర్వే పూర్తయినట్టు తెలుస్తున్నది. పూర్తికాని సర్వేతో రేషన్‌కార్డులకు లింక్ పెట్టడమేంటని, దాని ఆధారంగా లబ్ధిదారులను ఎలా గుర్తిస్తారని సందేహా లు వ్యక్తమవుతున్నాయి.కులగణన సర్వే అస్తవ్యస్తంగా సాగిందని, కులగణనతో రేషన్‌కార్డుకు లింకా? అర్హత లేని ప్రైవేటు వ్యక్తులతో సర్వే చేయించారని విమర్శలున్నాయి. ప్రజల నుంచి సేకరించిన వివరాలతో కూడిన ఫారాలు రోడ్లపై దర్శనమిచ్చాయి. కులగణనలో పాల్గొనాలని, వివరాలు ఇవ్వాలన్న ప్రభుత్వ పెద్దలు మాత్రం సర్వేకు దూరంగా ఉన్నట్టు తెలిసింది. చాలామంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నేతలు కూడా సర్వేలో పాల్గొనలేదని ప్రచారం జరిగింది.

## కనిపెంచితే కాదంటున్నాడు..!



- పెరిగి పెద్దయి తండ్రి గుండెల పై తన్నుతున్నాడు
- ఆస్తి మొత్తం కాజేసి, తండ్రిని ఇంటి నుండి వెళ్లగొట్టిన వైనం..
- చేసేది లేక పోలీసులను ఆశ్రయించిన వృద్ధుడు
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఘటన

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: కనిపెంచిన కన్న తండ్రిని ప్రబుద్ధుడు ఇప్పుడు కాదంటున్నాడు తల్లి నవమాసాలు మోసి పెంచితే తండ్రి పెరిగి పెద్దయి ప్రయోజకుడు అయ్యేవరకు తన భుజస్కందాలపై పెట్టుకుని ముందుకు నడిపిస్తారు అలాంటి తండ్రిని ఆస్తి మొత్తం కాజేసిన తర్వాత తన బాగోవులు చూడనంటూ ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టాడు చివరకు తన నానమ్మ మృతి చెంది అంత్యక్రియలు చేసేందుకు కూడా ఇంట్లోకి రానివ్వకుండా తన కర్కశాన్ని చూసి ఇంటి ముందు నుండే కార్యక్రమాలను చేసుకు వెళ్లాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు దీంతో చేసేదేమీ లేక మూడు...

16 లో..

## పండుగకు వచ్చి వెళుతూ..
# తిరిగిరాని లోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు మృతి
- వెంకట్రాంతండాలో విషాదం

కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త : కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకొని తిరుగుముఖం పట్టిన వారి ఆనందం అర్థాంతరంగా ఆవిరైపోయింది. మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడిన విషాద సంఘటన బంధుమిత్రులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనతో మండలంలోని కల్వల శివారు వెంకట్రాంతండా ఉలిక్కిపడింది. ఒక్కసారిగా శోక సముద్రంలో మునిగిపోయింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వెంట్రాంతండాకు చెందిన భూక్య సంతోష్ ఉపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా జీవనం గడుపుతున్నాడు.





2 లో..

# రేషన్‌కు పరేషాన్..

మొదటిపేజీ తరువాయి

ఈ సర్వేకు ప్రామాణికత ఎక్కడిదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**సర్వేలో పాల్గొనకపోతే ఎలా?**

కులగణన సర్వేలో చాలా మంది ప్రజలు పాల్గొనలేదు. ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు వివరాలను ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం కులగణన సర్వేతో రేషన్‌కార్డులకు లింక్ పెట్టడమేంటని, రేషన్‌కార్డులకు అర్హతలున్నప్పటికీ సర్వేలో పాల్గొనని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**దరఖాస్తు విధానం రద్దు ఎందుకు?**

కొత్త రేషన్‌కార్డుల జారీకి ఇప్పటివరకు అనుసరించిన దరఖాస్తు విధానాన్ని ప్రభుత్వం ఎత్తివేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన వారికి కూడా రేషన్‌కార్డులు వచ్చే అవకాశం పోతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాల ఆధారంగానే కొత్త కార్డులు జారీ చేయడమేంటని పలువురు అభ్యంతరం చెబుతున్నారు. ఒకవేళ సర్వేలో తప్పులు దొర్లితే అర్హులైనప్పటికీ రేషన్‌కార్డు మంజూరయ్యే అవకాశం పోతుంది. ఈ నేపథ్యంలో కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్‌కార్డుల జారీ సరికాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పద్ధతి మార్చుకోండి లేకపోతే కఠిన చర్యలు

### విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించం

### వేంసూర్ తహసిల్దార్

### కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

*వేంసూర్, జనవరి 16 ప్రభాతవార్త.*

వేంసూర్ తహసిల్దార్ కార్యాలయం పై వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ గురువారం ఆకస్మిక తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల తాసిల్దారు పై కార్యాలయ సిబ్బందిపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని నేపథ్యంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ అధికారులకు ముచ్చె మటలు పట్టించాయి. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ హెచ్చరించారు. కార్యాలయం ఆవరణలో ఉన్నరైతులు ఎందుకు వచ్చారు అని అడగ్గా తాము ఉదయమే రిజిస్ట్రేషన్లకు వచ్చామని అనగా ఇప్పటివరకు ఎందుకు పని చేయకుండా ఉంచారని సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని పని కోసం వచ్చినప్పుడు వెంటనే చేసి పంపించాలని ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన అధికారులకు సూచించారు. కార్యాలయంలో ప్రజల నుంచి సర్టిఫికెట్లో ఇవ్వట్లేదని రిజిస్ట్రేషన్లు చేయట్లేదని తదితర వాటి



గురించి తరచూ ఫిర్యాదులు అందుతున్నాయని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఫిర్యాదులు వస్తే ఎవర్ని సహించేది లేదని కలెక్టర్ సిబ్బందిని హెచ్చరించారు. జిల్లాలో ఏ మండలం నుంచి రాని ఫిర్యాదులు ఒక్క వేంసూర్ నుంచి వస్తున్నాయని కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో పనులు చేసి పంపించాలని ఎవరిని ఇబ్బంది పెట్టొద్దని కలెక్టర్ సిబ్బందికి చూపించారు. ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ :మండల కేంద్రమైన వేంసూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ గురువారం సందర్శించారు. ఆస్పత్రిలోని డ్రగ్స్ నిల్వలు వినియోగం గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన రెస్పాన్స్ మర్యాదగా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయటానికి ఉన్నామని ఆలోచనతో పని చేయాలని పేషంట్లతో మర్యాదగా ఉండటం అవసరం అని కలెక్టర్ అన్నారు. ఆస్పత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర హాజరవ్వటం వీళ్లేదని సిబ్బంది సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి ఎన్ని సాధారణ ఎన్ని సిజేరియన్ ఆపరేషన్ చేసింది అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా సాధారణ ప్రస్వాలు ప్రోత్సహించాలని ఆ దిశగా మొదటి నుంచే గర్భణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు కొరత ఉండటానికి వీలులేదని కలెక్టర్ అన్నారు. లేబరేటరీలను కూడా పరిశీలించి ఎన్ని రకాలు పరీక్షలు చేస్తున్నారు పరికరాలు ఉన్నాయా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజు వైద్య అధికారులు డాక్టర్ కే ఇందు ప్రియాంక డాక్టర్ కె శ్రీవిద్య డాక్టరు ఎస్కే హాసీనా సిబ్బంది ఉన్నారు.



# పోలీస్ స్టేషన్లో వికలాంగుల హక్కుల చట్టం తక్షణమే అమలు

### కేంద్ర హోం శాఖ

### కీలకమైన ఆదేశాలు జారీ

*క్రైమ్ ఖమ్మం జనవరి 16 ప్రభాతవార్త :*

తల్లి గర్భం నుండి పుట్టుకతో అవయవ లోపంతో జన్మించి భూమ్మీద నివసిస్తున్న ప్రతి వికలాంగుడు సమాజంలో భారత పౌరుడే సకలాంగులు వికలాంగుల్ని కించపరిచిన వేధించిన అసభ్యకరంగా ప్రవర్తించిన అట్టి వారిపై దివ్యాంగుల చట్టం కీలక ఆదేశాలు జారీ చేసింది 2016 సెక్షన్ 92 పురస్కరించుకొని అవమానాలు మాన మర్యాదలకు భంగం కలిగించిన శిక్షాహర్వులు ఒకవేళ వారిపై పెత్తనం చేసిన గాయపరిచి మోసగించిన వాడుతున్న భావజాలంపై కఠిన చర్యలకుగురవుతారు కొన్ని



సందర్భాల్లో సహాయ పరికరాన్ని ధ్వంసం చేసిన వాయికి సాక్ష్యదారలతో పని లేకుండా శిక్షింపబడుదురు ఆరు నెలల నుండి పది సంవత్సరాల జైలు శిక్ష తోపాటు భారీ జరిమానా కూడా విధించబడుతుంది ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలకమైన ఆదేశాలు జారీ చేసింది అన్ని పోలీస్ స్టేషన్లో వికలాంగుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని పేర్కొంది వికలాంగులు అన్ని రకాల వేధింపులు నుండి రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను ఉత్తరంలో వెలువరించింది పోలీస్ శిక్షణలో వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ కల్పించాలని స్పష్టమైన ఉత్తర్వులు విడుదల చేసింది కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులోచట్టం పగడ్బందీగా పక్కా ప్రణాళికతోఅమలు చేయాలని వివరించింది

### ఇవిఎం గోడౌన్ వద్ద

# పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, జనవరి 16, ప్రభాత వార్త :*

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించా రు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలి ంచి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## పండుగకు వచ్చి వెళుతూ...తిరిగిరాని లోకాలకు...

మొదటిపేజీ తరువాయి





సంక్రాంతి పండుగ సందర్భంగా భార్యాపిల్లలతో తండాకు విచ్చేసిన సంతోష్ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబురాల్లో పాల్గొని గురువారం తన కారులో హైదరాబాద్‌కు తిరుగప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలోని రాయగిరి సమీపంలోని ఓ పెట్రోల్‌బంక్‌లోకి వెళుతూ అక్కడ ఆగి ఉన్న లారీ ఢీకొట్టగా కారు దాని కిందకు దూసుకువెళ్లింది. ఈ సంఘటనలో కారు ముందు సీట్లో కూర్చున సంతోష్ భార్య అనూష (26), చిన్నకూతురు చైత్ర (4) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. కారు నడుపుతున్న సంతోష్‌కు స్వల్పగాయాలతో బయటపడగా వెనక సీట్లో కూర్చొని ఉన్న అతని సోదరి భవాని కుడి చేయి విరిగింది. భవాని ప్రస్తుతం గర్భవతిగా ఉండగా ఆమెను చికిత్సకై హైదరాబాద్ తరలించారు.

## ఎంసీఏ అధ్యక్షుడిగా కోడెల మురళి

*హసన్ పర్తి, జనవరి 16, ప్రభాతవార్త.*



మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హసన్ పర్తి 66 డివిజన్ కు చెందిన కోడెల మురళి ఎన్నికైనట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసుకున్న సమావేశంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో జనరల్ సెక్రెటరీగా వల్లాల యుగంధర్, ఉపాధ్యక్షుడిగా బోయిని శశికాంత్, జాయింట్ సెక్రెటరీ పప్పుల మోహన్, క్యాషియర్ గా ఆకుతోట దయాకర్ లను నియమించినట్లు అధ్యక్షుడు తెలిపాడు. రానున్న రోజులలో యువకులకు క్రికెట్ ఆటలో మెలకువలను నేర్పుటకు ఈ కమిటీ కృషి చేస్తుందని అధ్యక్షుడు మురళి తెలిపారు.

## వైభవోపేతంగా రామయ్య నిత్య కళ్యాణం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం, నిత్య బలిహరణ మరియునిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు



## గ్రామాలలో సర్వే అధికారులతో సహకరించాలి

*గార్ల, జనవరి16 (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా అందించేందుకు భూముల సర్వేపై అధికారులతో సహకరించాలని తహశీల్దార్ రవీందర్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధి బుద్దారం గ్రామపంచాయితీలో వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రైతుల భూముల సర్వేను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ విధివిధానాలతో భూముల సర్వేను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతు భరోసా అమలు చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో అధికారులు చేపట్టే సర్వేలో వివరాలు తెలిపి సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ జి.నందిలాల్, పంచాయితీ కార్యదర్శి రాజేందర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలి

*మరిపెడ,జనవరి16,(ప్రభాతవార్త:*



రాష్ట్రంలో త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని బిజెపి మరిపెడ మండలపార్టీ అధ్యక్షుడు కట్టోజు గంగాధర్ చారి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ నేతృత్వంలో ప్రధాని మోడి అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకపోతున్నారన్నారు. గతంలో ఇచ్చిన హామి మేరకు రాష్టంలోని నిజమాబాద్ జిల్లాలో పసుపుబోర్డు ఏర్పాటు చేసిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల గెలుపుకై ప్రతి కార్యకర్త కంకణబద్ధులై యుద్ధసైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## అటెండర్ మందుల ఉమ మృతి

*మరిపెడ,జనవరి16,(ప్రభాతవార్త:*



మరిపెడ మండల ఈజిఎస్ కార్యాలయంలో అటెండరగా విధులు నిర్వహిస్తున్న మందుల ఉమ(45)చికిత్స పొందుతూ గురువారం హైద్రాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో మృతిచెందారు. కార్యాలయ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం కుక్కల రాజారం గ్రామానికి చెందిన ఉమ బ్రతుకు దెరువు కోసం మరిపెడకు బంగ్లాకు వచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కార్యాలయంలో సహాయ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు నెలల క్రితం ఉపిరితిత్తుల సమస్యత బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, భర్త ఉన్నారు. ఉమ మృతితో ఈజీఎస్ సిబ్బంది వారి కుటుంటానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పేద ప్రజలకు ఆపన్నహస్తం అందించిన సొసైటి చైర్మన్

*బయ్యారం,జనవరి16,(ప్రభాతవార్త:*



మండలంలోని లక్ష్మినర్సింహపురం గ్రామానికి చెందిన పోట్ల యాకయ్య హామాలీ పనుల్లో భాగంగా యూరియా బస్తా ఎత్తుకొస్తుండగా ప్రమాధవశాత్తు కాలు విరుగడం, బయ్యారం గ్రామానికి చెందిన కారం రాము కొనుగోలు పనుల్లో కూలీ పనులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురవడంతో విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి వారిని పరామర్శించి రూ.5000చొప్పున ఇద్దరికి ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాధాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రను జయప్రదం చేయండి

**-ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ జగదీష్**

*గార్ల, జనవరి16 (ప్రభాతవార్త:*



ఈనెల19న మానుకోటలో అనంతారం నుండి అమరవీరుల స్థూపం వరకు నిర్వహించతలపెట్టిన మహాపాదయాత్రలో ఉద్యమకారులందరు పాల్గొని మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమర్రాజు జగదీష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు తెలంగాణ స్వరాష్ట్రం కోసం కెసిఆర్‌ను నమ్మి చావును లెక్కచేయక పోరాడి ఉద్యమించి రాష్ట్రాన్ని సాదించి అప్పచెప్పితే వారి స్వలాభాలకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా ఉద్యమకారులను మోసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమంతో పార్టీలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణంపోసిన ఉద్యమకారులంతా ఏకమై వారి ఆత్మగౌరవం కోసం సాధించిన రాష్ట్రంలో మనహక్కుల కోసం మరోమారు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని, అందరు ఏకమై అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మల్లిబాబు, రుక్మారావు, ప్రశాంత్, సతీష్, శ్రీను, తొలిదశ ఉద్యమకారులు శివాజీ, తదితరులున్నారు.

## రైతుభరోసలో అనర్హుల భూ వివరాల తనిఖి

**-మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి16,(ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా సంక్షేమ పథకం కింద అనర్హుల భూవివరాలను సేకరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కంబాలపల్లి, ఈదులపూసపల్లి, బొడగుట్టతండా, మహబూబాబాద్, జంగిలిగొండ, అమనగల్, మాధాపురం గ్రామల్లో తనిఖిలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతుభరోసా పథకానికి అనర్హులైన వ్యవసాయానికి యెగ్యంకాని రైతుల భూములను, రాళ్లు, గుట్టలు, లేఅవుట్ ఇండ్ల స్థలాలు, ప్రభుత్వం కొన్న రైతుల భూమి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 16 నుండి 19వరకు తనిఖీలు నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎఈవో ప్రసన్న, పంచాయతీరాజ్ సిబ్బంది శ్రీనివాస్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబందనలు పాటించాలి

*మహబూబాబాద్,జనవరి16,(ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని డిటిఓ జైపాల్‌రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని తొర్రూరు ఎక్స్‌రోడ్ వద్ద రోడ్డుభద్రతా నియమాలు పాటించాలని గులాబి పూలు పంచుతూ వినూత్నరీతిలో అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే సమయాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యేరీతిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని, అతివేగంగా వాహనాన్ని నడుపొద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ ఎం.సాయిచరణ్, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

*చిట్యాల, జనవరి 15 (ప్రభాతవార్త :*



మండలంలోని గిద్దే ముత్తారం గ్రామానికి చెందిన పోల వేణ సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి ఓ రం సమ్మయ్య గురువారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం 25 కిలోల బియ్యం , ఆర్థిక సహాయాన్ని అందజేశా రు. ఆయన వెంట కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ రహీం భాష, మోర్ ఓదెలు, సతీష్, పల్లె రాజు, కొనవనల్ల లక్ష్మయ్య, అనిల్, మోరే రంజిత్ కుమార్, బందెల వరుణ్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మరిపెడ,జనవరి16,(ప్రభాతవార్త:*




మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో చదివిన 1997-98 బ్యాచ్‌కు చెందిన పదొవతరగతి విద్యార్థులు గురువారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఒకరినొకరు కలసుకొని ఆత్మీయంగా పలుకరించుకుంటూ కష్టసుఖాలు పంచుకున్నారు. అనంతరం నాడు తమకు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఒక దివ్యాంగుడు ట్రైసైకిల్ కావాలని అడుగగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు గంట్ల సజితారెడ్డి, శోభారాణి, సురేందర్‌రెడ్డి, సరిత, వెన్నె సరిత, హమీద్‌లు రూ.10వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం ఉపేందర్‌రెడ్డి, రాంరెడ్డి, నాగార్జున, యాదయ్య, రామచంద్రయ్య, ప్రతాప్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,జనవరి16,(ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యం ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటిలోని 30,24,6వ వార్డుల్లో సీడిఎఫ్ నిధులతో మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్ణిత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. నిర్మాణంలో కాంట్రాక్టర్‌లు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల అమలులో దూసుకపోతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఇచ్చిన హామిలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# భాగిర్తిపేటలో నాలుగు పథకాల అమలు సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్

*రేగొండ, జనవరి 16 ప్రభాతవార్త :*

ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాల సర్వేను భాగిర్తిపేట గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి ఎంపీడీవో వెంకటేశ్వరావు తో కలిసి పరిశీలించారు. గురువారం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా నాలుగు పథకాల సర్వేను భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో డోర్ టు డోర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతు భరోసా మరియు రేషన్ కార్డులకు సంబంధించిన వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే రైతు భరోసా



పథకం లో భాగంగా సేద్యం కు పనికి వచ్చే భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నామని, నాలా కన్వర్షన్ ,గుట్టలు, సేద్యంకు వీలు కాని భూములను పరిగణనలోకి తీసుకోకపోవడం లేదని తెలిపారు. అలాగే ప్రజా పాలన దరఖాస్తులో ఎవరైతే రేషన్ కార్డుల కోసం టిక్ పెట్టుకొన్నారో వారి లిస్ట్ ఫైనల్ అయిందని ఫైనల్ లిస్ట్ లో వున్న వారి ఇంటి ఇంటి కి వెళ్లి వారి యొక్క ఆర్థిక స్థితిని అంచనా వేసి ఫైనల్ చేస్తామని తెలిపారు.గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు ఈ నెల 20 వ తేది లోపు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*చిట్యాల, జనవరి 15 ప్రభాతవార్త:*

మండలంలోని కైలాపూర్ గ్రామ శివా రు శాంతినగర్ గ్రామానికి చెందిన ఒర్సు రాయమల్లు అనే వ్యక్తి భూమి ఇతరులు ఆక్రమించారనే మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన ఒర్సు రాజమల్లు తన ఇంటి స్థలాన్ని అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపంగి కొమురయ్య కు విక్రయించడం జరిగిందని తెలిపారు. కొమురయ్య చదును చేసుకున్న భూమిని అక్రమంగా ఆక్రమించుకొని అమ్ముకోవడంతో మనస్థాపానికి గురైన కొమురయ్య క్రిమిసంహారక మందులు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతూ ఎంజీఎం లో గురువారం మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతుడి కుమారుడు ఒర్సు బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు .

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాంబమూర్తి

*భూపాలపల్లి టౌన్, జనవరి 16, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు కాగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా మచ్చ. సాంబమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ఘనపురం మరియు సిసిఎస్ ఎస్సైగా జయశంకర్ జిల్లాలో విధులు నిర్వహించారు. ఆయనను పలువురు రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం

*కాటారం, జనవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ పత్తి మిల్లులో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సుమారు రూ.కోటి 50 లక్షల రూపాయల విలువగల పత్తి దగ్ధం అయినట్టు సమాచారం.ఈ ప్రమాదంలో కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న యాజమాన్యం.ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ ద్వారా అయిందా..లేదా మరే ఇతర కారణాలవల్ల అయిందా అనేది తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి కాటారం సీఐ ఈ. నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌లు చేరుకొని విచారణ చేపడుతున్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

*కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని వైద్యులు ఏర్పాటు చేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. వారికి వైద్యులు అభినందనలు తెలుపుతూ ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక యువత, ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయి విచారణ

*మహాముత్తారం / కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*



ప్రభుత్వ పథకాల అమలు విధానంపై క్షేత్రస్థాయిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదన కలెక్టర్ అశోక్ కుమార్ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, మహాముత్తారం గ్రామ పంచాయతీలలో రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలు, మరియు మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు.ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్ధిదారుల సమస్యలు, మరియు అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఐత బాపు రెడ్డి ఇటీవల మరణించగ వారి దశ దిన కర్మ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. వారి వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కాళేశ్వరం మాజీ సర్పంచ్ వెన్నుపురెడ్డి వసంత, బిఆర్ ఎస్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, శ్రీలక్ష్మి చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

*మహాముత్తారం, జనవరి 16, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని గండికామారం గ్రామపంచాయతీలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ అంగోత్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతాదారులకు కలుగు ప్రయోజనాలు గురించి మరియు ప్రతి ఒక్కరికి సామాజిక భద్రత పథకాలు అయిన పిఎమ్ ఎస్బి వై ,పీఎంజేజేబివై ,ఏపీవై లాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని, సైబర్ క్రైం బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ మారగోని రాజేష్ మరియు సీఏ శ్రీమాన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, జనవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. కాటారం మండలం గుంట్రాత్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గజ్జెల రామయ్య, కొత్తపల్లి గ్రామంలో పెద్ది లక్ష్మీ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారి వెంట బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, ఉపాధ్యక్షులు వూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, గాలి సదువలి, దామెరకుంట మాజీ ఎంపిటిసి బాసాని రవి, ముల్కలపల్లి శ్రీలక్మి, మేడిగడ్డ దుర్గారావు, కొండపర్తి రవి, మున్నా, జాడి శ్రీశైలం, జిల్లెల శంకర్, అజమీరా దేవా నాయక్, పాగే రజాకార్, శ్రీరాముల రజనీకాంత్, పాగే సమ్మయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి

*కాళేశ్వరం, జనవరి 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎస్సైగా జి.తమాషా రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఇటీవల జిల్లాలోని నలుగురు ఎస్సై లను బదిలీ చేసిన విధితమే. ఇందులో భాగంగా పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన తమాషా రెడ్డి కాళేశ్వరంకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై తమాషా రెడ్డి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. నిషేధిత వ్యాపారం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. సీసీ కెమెరాల తోనే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ పిర్యాదుల పట్ల నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేదని అన్నారు. రాబోయే సరస్వతి పుష్కరాల ఏర్పాట్లకు పోలీస్ బందోబస్తే మధ్య చెప్పట్టడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ పథకాలపై ఇంటింటా సర్వే

*కాటారం, జనవరి 16, ప్రభాతవార్త*



కాటారం మండలం లోని 6 గ్రామపంచాయతీ లలో మేడిపల్లి, మద్దులపల్లి, కాటారం, ధర్మసాగర్, రేగులగూడెం, శంకరంపల్లిలలో కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకముల గురించి ఇంటింటికి టీమ్ మెంబర్స్ తిరిగి ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. కాటారం గ్రామ పంచాయతీ లోని సబ్ స్టేషన్ పల్లి నందు రేషన్ కార్డులు, రైతు భరోసా ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుండగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో అడ్డూరి బాబు, తహసీల్దార్ ఆర్.నాగరాజు, ఏపీడీ , యంపీవో పిల్లి వీరస్వామి, ఏవో ,ఏపీఓ నేరడ వెంకన్న , ఆర్ఐ వెంకన్న , ఏఈఓ లు , పంచాయతీ సెక్రెటరీలు, టీఏలు , రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోరేదే కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎంపీపీ తక్కళ్ళపల్లి స్వర్ణలత

*పరకాల జనవరి 16 (ప్రభాత వార్త )*

పేదల అభివృద్ధి కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం అని పరకాల మాజీ ఎంపీపీ తక్కళ్ళపల్లి స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే రైతు పక్షపాత ప్రభుత్వమని రైతాంగానికి పెద్దపీట వేయడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన మరొక రాజకీయ పార్టీ లేదని గతంలో ఎన్నో పార్టీలు రైతుల పట్ల కపట ప్రేమ చూపించారు తప్ప వారిని ఆదుకునే ప్రయత్నం ఎన్నడూ చేయలేదని పేర్కొన్నారు.ఇప్పటికే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంతో విశ్వసనీయత పెరిగిందని ఇక రాబోయే కాలంలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పాలనలో ఆత్మహత్యలు చేసుకున్నారని బిఆర్ఎస్ ది రైతు ఆత్మహత్యల ప్రభుత్వమని, కాంగ్రెస్ ది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. మద్దతు ధర అడిగిన రైతుల చేతికి బేడీలు వేసి కటకటాల పాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమని, రైతులను అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేసి నేడు ముసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసమే కృషి



చేస్తున్నాడని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యానికి బ ో న ్ న ్ ఇనస్తుంన్నామన్నారు. మద్దతు ధర ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ సఫలమైందని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో రైతు సంక్షేమమే ధ్యేయంగా మరింత పనిచేస్తామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో గుట్టలు చెట్లు, పుట్టలు స్మశానాలకు డబ్బులు ఇచ్చారని విమర్శించారు. వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని రైతుబంధు పేరుతో దుర్వినియోగం చేశారని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిజమైన రైతులకే చెందేలా రూపకల్పన చేశారని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

### జంక్షన్ నిర్మాణంతోనే.... ట్రాఫిక్ జామ్ నివారణ !

## నాలుగో జంక్షన్ కు అడ్డంకులు

*(పరకాల ప్రభాతవార్త)*

పరకాల నియోజకవర్గ కేంద్రమైన బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మించాల్సిన జంక్షన్ నిర్మాణానికి అన్ని అడ్డంకులే ఎదురవుతున్నాయి. పరకాల నాలుగు జంక్షన్ ల ఏర్పాటుకు రూ. మంజూరు చేశారు. నాలుగింటిలో మూడు జంక్షన్ లు నిర్మించారు. ఏనాడే ఈ నాలుగు జంక్షన్ లతో పరకాల భూపాలపల్లి హన్మకొండ కూడల వద్ద ట్రాఫిక్ జాం సమస్య పరిష్కారం అయింది. అలాగే పరకాల హుజురాబాద్ రూటులో మొగుళ్ళ పల్లి క్రాస్ కూడలి వద్ద జంక్షన్ ల ఏర్పాటు జరిగి విగ్రహాలను సైతం ఆవిష్కరించారు. పరకాల కేంద్రమైన బస్ స్టేషన్ చౌరస్తా వద్ద జంక్షన్ ఏర్పాటు చేసినట్లయితే పరకాల హన్మకొండ, పరకాల హుజురాబాద్ లతో పాటు పట్టణంలోని సిఎస్ఐ రహదారిలోను ట్రాఫిక్ జాం సమస్య నివారించవచ్చని స్థానికులతో పాటు వాహనదారులు చెబుతున్నారు. అసలే చౌరస్తా ప్రాంతం ఇరుకుగా ఉంటుంది కూడలి నుంచి హన్మకొండకు రహదారి ఎడుమ వైపున గౌసే ఎ ఆజం జెండా గద్దె ఉంటుంది. గతంలో అది ఆ ప్రాంతంలో ఉన్న గుట్టపై వెలిసిందని సమాచారం. అలాగే కూడలి నుంచి హుజురాబాద్ కు వెళ్లే రహదారిలో మూల మలుపు వద్దనే సాధిఖ్ అలీ బాబా దర్గా ఉంటుంది. ఆ దర్గా పూర్వం నుంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. అలాంటి ఇరుకు రహదారిలో తోపుడు బండ్లు రోడ్డుకిరు ప్రక్కల నెలకొనడంతో ట్రాఫిక్ జాం సమస్య ఆ ప్రాంతంలో నిత్యం ఏర్పడుతుంటుంది. కాగా జంక్షన్ నిర్మాణం జరిగితే రోడ్డు వెడల్పు అవుతుంది. ట్రాఫిక్ జామ్ సమస్య నివారణ జరుగుతుందని అంటున్నారు. ఆయా రహదారుల్లోని ఇరు ప్రక్కల వ్యాపారులు సైతం తమను న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సారు... జర చొరవ తీసుకోండని కోరుతున్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులకు సొంత భవనాలు నిర్మించాలి

### SFI పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి RL మూర్తి SFI రాష్ట్ర అధ్యక్షులు

*జనవరి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. గురువారం రోజున నగరంలోని రాంనగర్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మూర్తి గారు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు వెంటనే గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు విద్యార్థులు వారు చదివిన కళాశాలలో చదువు అయిపోయిన తర్వాత సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడున్నటువంటి విద్యాసంస్థల యజమానులు స్కాలర్షిప్లు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు ప్రభుత్వం ఏర్పడి సంవత్సర నర అవుతున్న కూడా రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శి అనూష పాల్గొన్నారు.



## జాతీయ యువ ఉత్తమ పురస్కారానికి అంబేద్కర్ ఎంపిక

*రాయపర్తి జనవరి 16:*

తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం,సాహిత్యం కళల పరిరక్షణ రంగంలో చేస్తున్న కృషిని గుర్తిస్తూ వరల్డ్ రైటర్స్ ఫోరమ్,వరల్డ్ పోయెట్రీ అకాడమీ , తెలుగు అసోసియేషన్ అఫ్ నేషనల్ అకాడమీ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు వారు అందిస్తున్న యువ తేజం జాతీయ యువ ఉత్తమ ప్రతిభ పురస్కారానికి వరంగల్ జిల్లా,రాయపర్తి మండలం,గట్టికల్ గ్రామానికి చెందిన కవి,పాటల రచయిత ఇల్లందుల అంబేద్కర్ ను ఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ కళావేదిక



అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కె. ప్రతాప్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఆహ్వానం పంపించడం జరిగింది.ఈ నెల 21న విజయవాడ పట్టణంలోని శ్రీ కౌత పూర్ణనంద విలాస్ కళావేదిక లో నిర్వహించే కార్యక్రమంలో అంబేద్కర్ కు ఈ అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు కవులు,రచయితలు, గ్రామ ప్రజలు అభినందించారు.

# హన్మకొండ వార్త



## ఎంజీఎం డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను పరిశీలించిన డిఐఓ

*పరకాల జనవరి 16 (ప్రభాత వార్త )*

డిస్ట్రిక్ట్ ఇమినైజేషన్ అధికారి (డి.ఐ.ఓ) డాక్టర్.ఐ.ప్రకాష్ డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ... శారీరక మానసిక బుద్ధి మాంద్యం, చెవిటి



,మూగ ,దంత వ్యాధులపై పలు సూచనలు చేశారు. సేవల పై డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ అందించే పలు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పలు ఆరోగ్య శిబిరాల ద్వారా కార్యక్రమాలు చేపట్టడం,పేద, మధ్య తరగతి మానసిక ఇంటలెక్చువల్ డిజేబులిటీ గల రోగులకు, ప్రజలకు అందించే సేవలో మరింత ముందు ఉండి మెడికల్ క్యాంపు ల ద్వారా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అందించాలని సిబ్బంది సూచనలు ఇచ్చారు. రికార్డ్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పీడియాట్రిషన్ డాక్టర్.మంజుల నాయక్ ,డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీ లక్ష్మి , డైక్ మేనేజర్ మెరుగు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్ , డెంటల్ టెక్నీషియన్ నూర సంపత్ కుమార్,స్టాఫ్ నర్స్ హేమ, ఆడియాలజిస్ట్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవి, స్పెషల్ ఎడ్యుకేటర్ రమేష్, సోషల్ వర్కర్ లావణ్య పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన వైస్ చైర్మన్

*పరకాల జనవరి 16 (ప్రభాత వార్త )*

పరకాల పట్టణం లోని 18వ వార్డు రాజీపేట్ కాలనీ కి చెందిన బి ఆర్ ఎస్ యూత్ నాయకులు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. గురువారం మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు



అర్పించి కుటుంబ సభ్యులను మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ఓదార్చారు. వైస్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు మార్క ఉమాదేవి రఘుపతి, శనిగరపు రజినీ నవీన్, ఏకు రాజు, వివిధ వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బారాస నాయకులు పాల్గొన్నారు.అంత్యక్రియలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ పరకాల మున్సిపల్ పరిధి లోని రాజపేట కాలనీ 18వ వార్డులో ఏకు రవి కుమారుడు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో మృతి చెందగా పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి అంతక్రియలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. చైర్మన్ వెంట స్థానిక కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, యూత్ నాయకులు మచ్చ సుమన్, ఏకు బొబ్బిలి, మేకల దేవరాజ్, మడికొండ చంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ...భూతరాజు దశరథ

చండూరు,జనవరి16,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డులో తుమ్మడగోని మారయ్య గుండెపోటుతో మృతి చెందారు.అతని పార్థివ దేహానికి నివాళులర్పించి ,వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు దశరథ అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పన్నాల లింగయ్య,సంగేపు శ్రీనివాసులు,కారింగు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ప్రారంభించిన .డా.కోడి శ్రీనివాసులు

చండూరు,జనవరి16,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీలో గురువారం అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషదాయ కమని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ మద్దెల లఖన్,ఆశ కిరణ్‌లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్స పై నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతో ఈ క్లినిక్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ క్లినిక్ నందు వెన్నునొప్పి,మెడ నొప్పి,చర్మ వ్యాధులు, మధుమేహ వ్యాధులకు చికిత్స పంచకర్మ ప్రక్రియ ద్వారా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య, కర్నాటి లక్ష్మయ్య,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి

**చింతపల్లి,జనవరి16,ప్రభాతవార్త:** చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి తనకు దొరికిన హ్యాండ్‌బ్యాగును పోగొట్టుకున్నవారికి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.చింతపల్లి మ.మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరితన కారులో హైద్రాబాద్ వెళుతుండగా,వింజమూరు ఎక్స్ రోడ్డు వద్ద ఒక చిన్న హ్యాండ్ బ్యాగ్ రోడ్డుపై పడి ఉండటంతో తన డ్రైవర్ గమనించి కారుని ఆపి బ్యాగ్‌ని తీసి చూడగా, అందులో రూ.23వేలు నగదు,సుమారు 5 గ్రాముల బంగారు వస్తువు,సెల్‌ఫోన్ వీటితోపాటు ఆధార్ కార్డు ఉండటంతో దాని ఆధారంగా ఈ వస్తువులు డిండి మండలానికి చెందిన రామావత్ రోజా అనే మహిళవి అని గుర్తించి మండలానికి చెందని తన స్నేహితుడు,కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్‌రావుకు తెలియపరచగా, సమావారం అందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ భీనవోని యాదయ్య చేతులమీదుగా అందించి తన మానవత్వం చాటుకున్నారు.

## అధికారుల సర్వేలో "ఆ" నాలుగు గ్రామాలు

మర్రిగూడ,జనవరి16,(ప్రభాతవార్త):

రైతు భరోసాలో భాగంగా అధికారులు మండలంలోని నాలుగు గ్రామాలలో గురువారం సర్వే నిర్వహించారు.శివన్నగూడెం,ఎరుగండ్ల పల్లి,లెంకలపల్లి,మర్రిగూడ గ్రామాల్లో రెవెన్యూ,వ్యవసాయ అధికారులు సంబంధిత రైతుల రైతుల భూముల వివరాలను సేకరించారు.వ్యవసాయ యోగ్యమైన భూములకు సంబందించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేకూర్చే విదంగా ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే ఈ నెల 16నుండి 20 వరకు చేయనున్నట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,మర్రిగూడ ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రావు,తహసీల్దార్ బి.శ్రీనివాస్,సంబందిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ములుగు, జనవరి 16, (ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్బపూర్ నందు 20072008 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనవరి 16, 2025 రోజున సమావేశం నిర్వహించడం జరిగింది.పదవ తరగతి ఈ పాఠశాల లోనే విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అందరూ సమావేశాన్ని ఉద్దేశించి వారు పదవ తరగతి చదువుతున్నప్పటి అనేక విషయాలు నెమరు వేసుకున్నారు. తరువాత వారు సాధించిన విజయాలు, ఉన్నత చదువులు, వివిధ రంగాల్లో వారు సాధించిన విజయాలు గురించి మాట్లాడటం జరిగింది. సమావేశం అనంతరం పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో, డాన్స్ లతో అలరించడం జరిగింది. 2007 2008 బ్యాచ్ విద్యార్థులు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్న తిరుపతి, పానుగంటి రమాకాంత్, యర సుధాకర్, అన్న రాజు, తోట లక్ష్మణ్, సముద్రాల కుమార్ స్వామి, అన్న బోయిన శ్రవణ్, సుంకరి స్వప్న, ఇండ్ల రాణి, యర సురేందర్, మేకల వినోద్, యారా లక్ష్మణ్, మైల గాని సురేష్, చెల్పుపూరి శ్రీనివాస్, సవాసి భవాని, అన్న బోయిన మమత, చిక్కుల లావణ్య, మెరుగు భవాని, బోళ్ల నవీన్, ముదిగొండ వెంకటేష్, పోతరాజు నాగరాణి, కంచం ప్రమీల, శీలం తిరుపతిరెడ్డి, నల్లెల్ల రమాదేవి, అడపా అనిత, రోడ్డ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు.

గోవిందరావుపేట (ప్రభాతవార్త



సిపిఎం పార్టీ పసర గ్రామ శాఖ కార్యదర్శి మంచోజు బ్రహ్మచారి తండ్రి నరసింహ చారి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. గురువారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుడు బ్రహ్మచారి కుటుంబాన్ని పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మచారి కి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యుడు కడారి నాగరాజు కందుల రాజేశ్వరి, జిట్టబోయిన రమేష్, గండు రాంబాబు, పాషికంటి గణేష్, పాయం శారద తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వార్త

...ఎమ్మార్వో రవికాంత్ శర్మ

చింతపల్లి,జనవరి16,(ప్రభాతవార్త):

ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ నిజాయితీ వార్తలకు నిలువుటద్దంగా వార్త దినపత్రిక పని చేస్తుందని చింతపల్లి ఎమ్మార్వో రవికాంత్‌శర్మ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవికాంత్ శర్మ,మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి జాతీయ దినపత్రిక వార్త నూతన సంవత్సరక్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సమాచారం అందిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వార్త దినపత్రిక చేస్తున్న కృషిని కొని యాడారు. వారివెంట ఆర్ఐ సుజాత ,రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్,తదితరులు ఉన్నారు.




## కృత్రిమ పాదం అమర్చుటకు ప్రియా నేస్తం చారిటబుల్ ట్రస్టు దరఖాస్తులు ఆహ్వానం

ములుగు, జనవరి 16, (ప్రభాతవార్త :



నిరుపేద గిరిజనులకు కృత్రిమ పాదం అమర్చుటకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. ఏదైనా ప్రమాదంలో కానీ ఇతర కారణాల వల్ల కానీ ఒక కాల్ పోయి నడవడానికి ఇబ్బందిగా ఉన్న వ్యక్తులు ములుగు ఏజెన్సీ జిల్లా ప్రాంత పేద గిరిజన దళిత బహుజన వ్యక్తులకు ఉచితంగా కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు ట్రస్టు ముందుకు వచ్చింది. నిన్న నేపథ్యంలో బాధితులు దరఖాస్తు చేసుకోవాలని ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజు ఒక ప్రకటనలు తెలిపారు. గిరిజనులు తమ పేరు, ఫోన్ నెంబర్, ఆధార్, కార్డు, ఫోటో నిలబడి కాళ్ల కనబడే విధంగా ఉన్న, తమ పూర్తి ఫోటో, ఇంటి ఫోటోలని వాట్సప్ ద్వారా 9440973217 నంబర్ కి పంపాలని ఆయన తెలిపారు.

## నాటు సారా అరికట్టడంపై జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు ములుగు జిల్లాలో స్పెషల్ డ్రైవ్

ములుగు, జనవరి 16, (ప్రభాతవార్త :



డైరెక్టర్ ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నెలరోజులపాటు నాటు సారాయి మీద ములుగు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి శ్రీ వి శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నాటు సారాయి తయారీ కేంద్రాలను గుర్తించడం తయారీ దారులను గుర్తించడం నాటు సారాయి తయారీ ముడి పదార్థాలను అమ్మేవాళ్లను గుర్తించడం వారందరినీ అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం తదుపరి బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన వారిని జరిమానా కట్టించడం లేదా జైలుకు పంపించడం జరుగుతుందని ఇంకనూ మానుకొని వారిని పీడి యాక్టు నమోదు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు రెవెన్యూ అటవీ శాఖల భాగస్వామ్యంతో జిల్లాలో నాటు సారాయిని పూర్తిగా రూపుమాపేందుకు ఎక్సైజ్ శాఖ కృత నిశ్చయం ఉన్నదని నాటుసారాఈ తయారీదారులపై ఉక్కు పాదం మోపుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నాటు సారాయి తయారీ రవాణా అమ్మకం గూర్చిన సమాచారాన్ని తెలుపవలసిందిగా వారు కోరారు.

## అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ప్రారంభించిన .డా.కోడి శ్రీనివాసులు

చండూరు,జనవరి16,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపాలిటీలో గురువారం అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషదాయ కమని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ మద్దెల లఖన్,ఆశ కిరణ్‌లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్స పై నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతో ఈ క్లినిక్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ క్లినిక్ నందు వెన్నునొప్పి,మెడ నొప్పి,చర్మ వ్యాధులు, మధుమేహ వ్యాధులకు చికిత్స పంచకర్మ ప్రక్రియ ద్వారా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య, కర్నాటి లక్ష్మయ్య,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్లు ఇప్పటో....బాగుపడేనా..?

**పేదలు నివశించె కచ్చీర్ బొందరోడ్డు**
**మురికి కూపంగా కొంకతోళ్లరోడ్**
**55 ఏండ్లకాలంగ ఈరోడ్లు పట్టింపే లేదు**
**నాయకులకు లాభం రాదనె రోడ్లు వేస్తలేరు**





**తాడ్వాయి ప్రభాతవార్త (16జనవరి)** పేదలు నివశించ రోడ్ల నిర్మాణంపై నాయకులకు గాని,ప్రజా ప్రతినథులకు పట్టింపే లేకుండా పోయింది. ఒకవాడకు పేదలు నివశిస్తున్నారు. మరొకటి కొంకతొళ్లవాడగ పిలుస్తారు. ఇదిమురికి కూపంగ ఉంది. మండలంలోని కాటాపురం లొ గ్రామ పంచాయితికి ఎడమవైపున కూతవేటున ఈ రెండువాడలు ఉంటాయి. కొంకతోళ్లవాడకు రోడ్డులేదు. సైడుడ్రైనేజికూడా లేకుండా పోయింది .ఎన్నోప్రభుత్వాలు మారాయి ఎందరో ప్రజా ప్రతినిధులు మారినారు. కానిఈవాడల్లోని రోడ్లనిర్మాణంపై ఎవరికి దృష్టిపెట్టక పోవడం నిర్లక్షానికి నిదర్సనంగ ఉందంటున్నారు. ఎన్నికల సమయంలొ ఓట్లకోసం నాయకులు వస్తారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాముఖాలు కూడకనిపించవని ఆరోపిస్తున్నారు.మామూలూ రోజుల్లోనె రోడ్లపై నడవాలంటె గుంతలుపడి రాళ్లుతేలి ఉంటుంది. వర్షాకాలం అయితె వర్షంనీళ్లన్ని రోడ్లపైపడిన కందకాల్లో నీల్లుచేరి నడవలేని పరిస్థితులు ఉంటాయి. తాగునీళ్ల కష్టంగా ఉంటుంది!! ఈవాడల్లో నిశశిస్తున్న ప్రజలకు తాగునీరు కష్టంగా ఉంటుంది. కచ్చీరు బొంద రోడ్డుకు 20 కుటుంబాలు నివస్తున్నారు. ఒకటే చేతిపంపు ఉంది. అదంతా అటూ, ఇటూఊగుతుంది దానికింది బాగంలొ సిమెంట్ ప్లాటుకూడ పాడైంది నీళ్లిమురికి కూపంగ ఉంటాయి. ఈ నీళ్లనె తాగి దాహం తీర్చు కుంటున్నారు. ఈ సమస్యను ఎన్నో దపాలుగ గ్రామ సభలొ చెప్పారు.సమస్యను ఎవరు కూడ పట్టించు కోలేదని ఆవాడలోని ప్రజలు మాజి మండల కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్ మైనార్టి మండల నాయకుడూ ఖాసీం, షబ్బీర్, గుండారపు సంతోష్ ఆరోపించారు. ఆచేతిపంపును బాగు చేసిన దాఖలాలు లేవన్నారు.ఊరంతా రాజకీయ నాయకులే కాని ఈవీదుల్లోని తాగునీటి దుస్థితిని ఏనాడు పట్టించుకోలేదు. కొంకతొళ్ల వాడకు చేతిపంపులు వేయలేదు కాని పూర్వకాలంలొ తవ్వించిన మంచినీళ్లబావి ఉంది..దానినీళ్లనే తాగడం దాహంతీర్చుకుంటున్నాము. ఈవీదిరోడ్ కు ఎదురుగా ఒకానొక చేతిపంపు ఉంది దీనినీళ్ల తాగటానికి పనిచేయవు. ఈవాడలకు,,, ఇంత వరకు ఏమి వర్తించలేదు!! ఈగ్రామం మండలం లోనె పెద్దది. దీనిలొ ఉన్నటువంటి ప్రతీవార్డు ఏదోకటి లబ్దిపొందింది. కాని కొంకతోళ్ల రోడ్, కచ్చీర్ బొందరోడ్ లొనివశిస్తు ప్రజలు ఏలాంటివి లబ్దిపొందలేదు. ప్రభుత్వపథకాల పరంగా ఇంటిల్లు పాదికి చెందలేదు. కాయ కష్టంమీదనె జీవనం వెల్లదీస్తున్నారు.కూలికిపోతెనె కడుపు నిండును అనేవిధంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవాడలొ టెన్త్ నుంచి పీ,జి ఆపైన ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఉపాదిలేక ఆకలితొ అలమటిస్తున్న యువతి, యువకులు ఉన్నారు.

# మినిమేడారం పనులపై ఆరా,,!!

**జాతరపనులను తొందరగ పూర్తిచేయండి,**
**జాతర పరీసరాల్లొ కలెక్టర్ ఆకస్మిక పర్యటన,**
**క్యూలైన్లు,నల్లాలు, తాగునీళ్లు, కరెంట్ ఏర్పాట్లు,**
**భక్తులు పెరిగినందున పనులు అందు బాటులోకి రావాలి,**
**తొక్కిసలాటలేకుండా పోలీసులు చర్యలు చేపట్టాలె,**
**జంపన్నవాగువద్ద భట్టలు మార్చుపు గదులు,**
**కలుక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశం.**





**తాడ్వాయిప్రభాతవార్త (16జనవరి)** మినిమేడారానికీ వేళయి నందున జాతర సమీపిస్తుంది. భక్తలరద్దీ బాగా పెరిగుతున్నారు.ఈక్రమంలో జాతర పనులను అధికారులు నిర్లక్షంగ ఉన్నట్లు తెలుసుకున్న ములుగు కలెక్టర్ మేడారంలొ గురువారం సుడిగాలి వలెపర్యటించారు. మొదటగా జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, ఆర్టిసి వైజంక్షన్, విడిదిగృహలు, చిలకలగుట్ట, తాడ్వాయి అర్చిగేట్ ఏరియాలలో పర్యటించారు.కలెక్టర్ పర్యటించిన ఏరియాలలో భక్తులు బాగావిడిది చేస్తారని, అంచనాలు వేశారు. ఈప్రాంతా లలో ముఖ్యమైన ఏర్పాట్లను అధికారులు చేయాలని ఆదేశించారు. భక్తులు ఇబ్బంది పడేఅవకాశం ఉన్నందున అధికాలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎనిమిది శాఖల అధికారులు తొందరగా పనులు అందుబాటులోకి తెచ్చుకోవాలని ఆదేశించారు. ఈనెల చివరికి పనులుపూర్థి చేయాలి!! జాతర పనులు అనుకున్న ప్రకారంగా జనవరి చివరినాటికి అందుబాటు లోకి వచ్చేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలి.ఇప్పటికే మంత్రి సీతక్క రెండుదపాలుగా జాతరపనులపై సమీక్షలు నిర్వహించి నందున, అధికారులు కూడతెలసిన పనులే అయినందున పనులపై దృష్టిపెడితే అందుబాటులోకి వస్తాయన్నారు.అందరు సమన్వయంతొ పని చేసి నట్లయితె అనుకున్న సమయానికి పూర్తవుతాయి. అశ్రద్దచేస్తె బాద్యతమీదే అవుతుందని తెలిపారు. ప్రతీశాఖ అధికారులు కిందిస్తాయి నుంచి మినిజాతర పనులపై దృష్టిపెడితె బాగుంటుందన్నారు. తాడ్వాయి అర్చిగేట్ వద్దలొకేషన్ మ్యాపుపరశీల! జాతర లొకేషన్ మ్యాపును పరశీలించారు. తాడ్వాయి లోనిఅర్చిగేట్ వద్దకు చేరు కున్నారు. పస్రావైపు, ఏటూరునాగారం వైపునుంచి వచ్చేవాహనాలను మ్యాపు ద్వారా పరశీలించి, వెంబటిగల అధికారులను అడిగి తెలుసుకుని,, రవాణా రూటును క్లీయరుగ పరశీలించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పోలీసులు, ఆర్టీసిఅధికారులు, మొబైల్ బృందాలు రోడ్డు వెంబటి గస్తి ఉంటారని సూచించారు. 12 టీమ్ ల సెక్టారు అధికారుల పర్యవేక్షన ఉంటుందన్నారు కలెక్టర్ వెంట డిపిఓ దేవరాజ్, ఎంపిడీఓ సవసున, సేక్రేటరీ కే,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆదిదేవుని గుడిలొ ప్రత్యేక పూజలు,,,!!

**భక్తిశ్రద్దలతొ ఘనంగా మొక్కులు**
**చిన్నారి కి శ్రీ సీతారాముడి ఆశీస్సులు కోసం పూజలు**



**తాడ్వాయి ప్రభాతవార్త(16 జనవరి)** మండలం లోని కాటాపురం రామాలయం లొ ముక్కోటి ఏకాదశి పూజలు ఇంకొనసాగుతూనె ఉన్నాయి గ్రామంలోని పలువార్డులకు చెందిన మహిళలు, మగవాళ్లు గుడినసందర్సించి పూజారితొ అర్చనచేయించారు. గ్రామంలోని మద్దూరి రాములు కూమారుని కుమారుడి అన్నప్రాసన పూజాకార్యక్రమం నిర్వహించారు. అయ్యగారు షన్ముకచారి మంత్రోశ్చరన చేశారు. తాత రాములు బార్యభర్తలు మొదటగా ఆరోగ్యంగా ఎదగాలని మనవడికి శ్రీసీతారాముల అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. వేధమంత్రాలతొ ఆచిన్నారిని అయ్యగారు దీవించారు. పూలు, పండ్లు పెన్ను దేవునిపుస్తకం చిన్నారి ముందుంచారు. ఇవన్నీవదిలేసి దేవునిపుస్తకాని ఆచిన్నారి చేతపట్టడం అందరిని ఆశ్చర్యం కలిగ్చించింది. ఈకార్యక్రమంలొ రాములు ఇద్దరుకుమారులు, భామ్మర్థి, కర్కగూడం ఏరియా ఇయ్యంపుల కుటుంబు. చిన్నతాతలు మద్దూరి రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# ఏటూర్‌నాగారం వార్త

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

**రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం**
**జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల్లో ఎస్ఐ తాజుద్దీన్**



**ప్రభాత వార్త ఏటూరు నాగరం:** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం.. నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ పై నుండి పడి ఒకరికి తీవ్ర గాయాలు

.. వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:





ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు గొల్లగూడెం గ్రామానికి చెందిన యాదల్ల దుర్గాప్రసాద్ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు జారీ ట్రాక్టర్ టైరు కాళ్ళ మీదుగా వెళ్లడంతో కాళ్లు నుజ్జు నుజ్జు అయినవి హుటాహుటిగా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ లో తరలించారు డ్యూటీలో ఉన్న మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ములుగు సిఫార్సు చేశారు అక్కడ నుండి వరంగల్ ఎంజీఎం వైద్యశాలకు తరలించారు క్షేత్రగాత్రునికి తీవ్రంగా రక్తస్రావం జరిగినట్లుగా సమాచారం విషయం తెలిసిన వెంటనే ఉప్పెడు గొల్లగూడెం గ్రామస్తులంతా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలివచ్చారు ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## బహిరంగ సభను విజయంతం చేయాలి

**చిట్యాల, జనవరి 16 ప్రభాతవార్త** జనాభాలో మేమెంతో అధికారం మాకంత“, అనే నినాదంతో మార్చి 15న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో లక్ష మందితో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి.ఎల్.ఎఫ్. రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకట్ స్వామి పిలుపునిచ్చారు. పిఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిల్ల యాదయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బర్రె సంజీవ, మోటే కిష్టయ్య కురుమ, దొండ నరసింహ యాదవ్, దొండ లింగస్వామి యాదవ్, పెరిక లింగస్వామి, బొందు కృష్ణయ్య యాదవ్, మామిడి శంకర్, మల్లెబోయిన సత్తయ్య యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, బుర్ర యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

*ప్రభాతవార్త సుబేదారి, జనవరి 16*

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్థి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ ్లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు ్లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు వాహనాల వినయోగం పెరుగుతు న్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యో ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో ్చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో గ్రేటర్వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్బి ఇఇ సురేష్, ట్రాన్స్పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు




# రెడ్డి రాజ్యాన్ని పడగొడదాం బీసీ రాజధాని నిలబెడదాం

### హనుమకొండ జిల్లా కేంద్రంలోని హరిత హోటల్ లో కేఏ పాల్ ప్రెస్ మీట్

*జనవరి 16 ప్రభాతవార్త బాలసముద్రం :*

రెడ్డి రాజ్యం పడకోడదం బిసి రాజ్యాన్ని నిలబడదాం, ప్రజా శాంతి పార్టీ లో చేరండి 100రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అని కె ఏ పాల్ ప్రెస్ మీట్ లో అన్నారు. ఈరోజు బాలసముద్రంలోని హరిత హోటల్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సదాశివపెట్టను అభివృద్ధి చేసినట్టు వరంగల్ ను అభివృద్ధి చేస్తా. అవసరం ఐతే కెసిఆర్ తో కలిసి పనిచేస్తాం అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి, 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తా, సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తా, ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారిపై సిబిఐ తో విచారణ చేపించి సొమ్మును ప్రజలకు పంచుతా అని అన్నారు. కడియం శ్రీహరి నియోజక వర్గ అభివృద్ధి ని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన టాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. రెడ్ల పార్టీలాల్లోని బిసి లు బైటకు రండి అని అన్నారు. మోడీని ఢీ కొట్టే సత్తా నాకు తప్ప ఎవరూ లేరు అన్నారు. శిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బిసి, ఎస్సి, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయరు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక ఆదనికి కట్టపెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పు పెరుగుతుంది అని అన్నారు కాబట్టి రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని ప్రెస్ మీట్ లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కన్నుల పండుగగా విగ్రహాల ఊరేగింపు వేడుకలు

*చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త*

మండలంలోని లింగగిరి గ్రామంలో విగ్రహాల ఊరేగింపు వేడుకలు బుదవారం రాత్రి కన్నుల పండుగగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. చివరి రోజు అయిన కనుమ నాడు సైతం భక్తులు జాతరకు తరళివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పూజారి సముద్రాల సుదర్శనచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రత్యేకాధికారి రణదీవ్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్లు గుడినుండి విగ్రహాలను తీసి స్వామివారికి మరోసారి పూజలు జరిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్ మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్, చీకటి వెంకన్న చీకటి పెద్ద రాజు, అనుముల అశోక్, రాసం వేణు తదితరులు తరళిరాగా గ్రామంలో విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో వాడవాడన విగ్రహాలను ఊరేగింపు కొనసాగించారు. ఇందుకు భక్తులు తరళివచ్చి ఊరేగింపు వాహనానికి ఎదురుగా వెల్లి నీళ్లు, కొబ్బరికాయలు కొట్టి దీపాలతో స్వాగతించారు. అలాగే ఊరేగింపు అనంతరం విగ్రహాలను తిరిగి ఆలయంలో భద్రపరిచారు.

–పోలీసుల బందోబస్తు....

కాగా విగ్రహాల ఊరేగింపు సందర్భంగా గ్రామంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఎస్ఐ రాజేష్రెడ్డి ఆధ్వర్యంలో ప్రహారా కొనసాగించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా జాతర విగ్రహాల ఊరేగింపు విజయవంతం కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సహకరించిన గ్రామస్తులకు భక్తులందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.





# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, జనవరి 16, ప్రభాతవార్త.*

హసన్ పర్తి సీనియర్ పాత్రికేయుడు చెన్నూరి రవి తండ్రి చెన్నూరి రాజమోళి రోడ్డు ప్రమాదంలో మూడు రోజుల కింద మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



గురువారం రాజమోళి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతి తెలియజేసినాడు. రాజమోళి మరణం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్లు జన్ను రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం రమేష్, పెద్దమ్మ నర్సిరాములు, మేకల ఆనంద్, వేల్పుల సాంబయ్య, వల్లాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి తెచ్చిన నిధులతోటే నర్సంపేట పట్టణాభివృద్ధి

### -బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్రెడ్డి

*నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణాభివృద్ధికి మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి జరిగిందని సార్వత్రిక ఎన్నికల ముందు టప్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు. అట్టి నిధులతో పట్టణంలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. గురువారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ అధ్యక్షతన పార్టీ వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని పాకాలకు రంగయ్యచెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గంలో గొలుసుకట్టు చెరువులు ఉగాది రోజు మత్తలు పడుతున్నాయంటే అది పెద్ది చేసిన కృషి వల్లే సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నాయని గుర్తు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్రెడ్డి మాట్లాడుతూ టఫ్ అండ్ కో నిధుల నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పక్షపాత దోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దు చేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, క్లస్టర్ బాద్యులు బండి రమేష్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్ను ముద్దుల శ్రీధర్రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి, ఓంప్రకాష్, నాగిశెట్టి పద్మప్రసాద్, ఎండి.పాషా, రాయిడి కీర్తి దుష్యంత్రెడ్డి, గందె పద్మ, చంద్రమౌళి, దేవోజు తిరుమల సదానందం, రామసాయం శ్రీదేవి, సుధాకర్రెడ్డి, బాణాల, ఇందిర రాంబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డు అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు, దొంగల సురేష్, పెరుమండ్ల ప్రభాకర్రెడ్డి, గెండెబోయిన కోటి, ఆబోతు రాజుయాదవ్, నాయిని వేణు, నరేందర్, ర్చ రఘు, సాంబయ్య, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరుమాండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*దుగ్గొండి, జనవరి 16, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి క్లస్టర్ అధికారులు గ్రామస్థాయి అధికారులు సర్వే నిర్వహించారు. గురువారం గుడ్డెల్గులపల్లి, రేకంపల్లి, బొబ్బిరోనిపల్లి, చావలబండ, దుగ్గొండి,



నాచినపల్లి, గ్రామాల్లో రైతు భరోసా అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందించడానికి ప్రభుత్వం నియమించిన సూచనల మేరకు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని గుర్తించడానికి సర్వే నిర్వహించామని దుగ్గొండి ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. ఎంఆర్వో రవిచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఆరె రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు చరణ్, రాజేందర్, ఎంపివో శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, ఆనంద్‌కుమార్, ఏఈవో విజయ్‌కుమార్, కుమారస్వామి, సారంగం, రాజు, రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎం సునిత, ఫీల్డ్ అసిస్టెంట్ జయ తదితరులు పాల్గొన్నారు.

# అయిల్‌ఫామ్ తోటలతో అధిక దిగుబడులు

*దుగ్గొండి, జనవరి 16, (ప్రభాతవార్త)*

రైతులు ఆయిల్‌పంప్ తోటలను సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖ అధికారిని అల్లకొండ జ్యోతి అన్నారు.



మండలంలోని పోనకల్, లక్ష్మీపురం గ్రామాల్లో గురువారం రైతుల ఆయిల్‌ఫామ్ తోటల్లో ఫలదీకరణకు సహాయపడే కీటకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీటకంను వినకించిన మగ పూలగుత్తుల పుప్పొడిపైన విడుదల చేస్తామన్నారు. కీటకాలు ఫలదీకరణకు దోహదపడుతాయన్నారు. అయిల్‌పంప్ తోటల్లో దిగుబడి పెంచేలా చేస్తామన్నారు. ఈ క్షత్రీయ ప్రదర్శనలో ఆయిల్‌పంప్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతులు బాబురావు, రాంచందర్, మహిళలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*దుగ్గొండి, జనవరి 16, (ప్రభాతవార్త)*

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి తల్లి బొమ్మినేని కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం ప్రార్థీవ దేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, నాయకులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2లక్షల కంటే ఎక్కువ రుణమాఫీ చేయాలి

## -తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య

*నల్లబెల్లి, జనవరి 16, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రూ.రెండు లక్షల కంటే ఎక్కువ రుణమాఫీ చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్‌పోస్టు ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా తెలంగాణ



రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞాపన పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని వివిధ బ్యాంకర్లు రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉన్నటువంటి రైతులు అందరి చేత డబ్బులు చెల్లించాలని ఒత్తిళ్ల చేసి రైతుల నుండి ఎక్కువ రూపాయలను బ్యాంకులో చెల్లించినారు. రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉన్నటువంటి రూపాయలను బ్యాంకులో చెల్లించడం వల్ల అప్పులు చేసి రైతులందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్నటువంటి రైతులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఆదుకోవాలని, మానవత దృక్పథంతో ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి పరిశీలించి రుణమాఫీ అమలు చేయాలని హృదయపూర్వకంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, శ్రీనివాస్, ఇమ్మడి కుమారస్వామి, గుంపుల గోవిందు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్ కు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక.....

*జనవరి 16, (ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

షెడ్యూల్ట్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు,



రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ. 2 గం.లకు సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం (ప్రెస్ మీట్ )లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# పుస్తెలతాడు అప్పగింత

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఐనవోలులోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ బ్రహ్మోత్స వాలు (జాత ర)లో ఓ మహిళ పోగొట్టుకున్న బంగారు పుస్తెలతాడును ఎస్సై పస్తం శ్రీనివాస్ గురువారం ఆమెకు అప్పగించారు.ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం ధర్మసాగర్ మండలం , జానకిపురంకి చెందిన యాట స్వ ప్న ఐలోని జాతరలో తన పుస్తల తాడు పోగొట్టుకొని గురువారం సా యంత్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చే సింది.ఈ మేరకు సీసీ కెమెరాలు ఆ ధారంగా వెతికి సదర్ మహిళకు పు స్తెలతాడును అప్పగించినట్లు తెలి పారు.దీంతో ఆమె పోలీస్ వారికి కృ తజ్ఞతలు తెలిపారు.




# నేటి నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం

*వరంగల్ క్రైమ్, (ప్రభాతవార్త)*

వ్రరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ ఈ రోజు నుండి ప్రారంభం కానున్నాయని ఉదయం పది గంటలకు






హనుమకొండ జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో అవుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఓ ప్రకటన తెలియజేసారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని. ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు

# గీతా కార్మికుడికి పరామర్శ

*భీమదేవరపల్లి జనవరి 16 (ప్రభాతవార్త):*

కొత్తపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికున్ని గీత కార్మికజిల్లా నాయకులు పరామర్శించారు. ఈనెల 13న కొత్తపల్లి గ్రామానికి చెందిన



కాసగోని శ్రీనివాస్ గౌడ్ యధావిధిగా కులవృత్తిలో తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పై నుండి పడడంతో తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న గీత కార్మికుల్ని జిల్లా గీత కార్మిక అధ్యక్షులు సాంబయ్య జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ భీమదేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సదానందం గౌడ్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు జనగాని లక్ష్మీనారాయణ హసన్పర్తి మండల అధ్యక్షులు మోటపోతుల రాజు గౌడ్ తదితరులు పరామర్శించారు



# సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్‌లు, జడ్పీసీఈఓ, ఆర్డీఓలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ నర్మేట మండలంలోని వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో భాగంగా సూపర్ చెక్ లను సరైన విధంగా సరిదిద్దాలని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే కొత్త ఆహారభద్రత కార్డుల కోసం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో, అలాగే అదే మండలంలోని విశ్వనాథపురం, రఘునాథపల్లి మండలపరిధిలో, అదే మండలంలోని పుచ్చపల్లి, కోమల్ల గ్రామ పంచాయతీల్లో జరుగుతోన్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేప్రక్రియను పరిశీలించి, కీలక సూచనలు చేశారు. ఇంటింటికీ వెళ్లి పూర్తివివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈసర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. జెడ్పీ సీఈఓ మాధురీషా, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న జాఫర్గడ్ మండలపరిధిలో, ఉప్పుగల్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త ఆహార భద్రత కార్డుల సర్వేతీరును పర్యవేక్షించి, సర్వేప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచే





యాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. అలాగే డీసీఎస్ఓ సరస్వతి బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పరిధిలో, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఇతర జిల్లా, నియోజకవర్గాల, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, ఎంపీఓలు, ఎంఏఓలు వారి వారి పరిధిలో క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వేతీరును పరిశీలించారు.

# పెంబర్తి దుర్గామాత ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**జనగామ రూరల్, జనవరి 16 ప్రభాతవార్త :**

జనగామ మండలం పెంబర్తి గ్రామ ప్రజలు, పెద్దల సమక్షంలో గురువారం శ్రీ దుర్గామాత ఆలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం నేటినుంచి రెండుసంవత్సరాల వరకు కొనసాగుతుందని ఈసందర్భంగా వారు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా గోదల వంశీధర్‌రెడ్డి, అధ్యక్షులుగా బాలగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడుగా మంద లక్ష్మణ్, బుడిగె శ్రీనివాస్, సంకటి యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా రాపాల కోటేశ్వరరావు, అంబాల వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా పాశం రాజిరెడ్డి, అంబాల రఘునాథ్, బైక సత్యనారాయణ, కోశాధికారిగా బంద్రుసిద్దులు, బుర్రి మహేందర్, కార్యనిర్వాహక సభ్యులుగా దేవరబోయిన ఆంజనేయులు, నిడిగొండ రాజు, చల్లగురుగుల శ్రీనివాస్, బండ కొమురయ్య, సంకటి ఎల్లయ్య, ఆకుల శరత్, చకినాల శివకుమార్, కూరోజు రాజు, ఇట్టబోయిన వెంకటేష్, నిడిగొండ శంకర్, అయిలా మాధ వాచారి, ముఖ్య సలహాదారులుగా బాల్దే సిద్ధిలింగం, నిమ్మతి మహేందర్‌రెడ్డి, అంబాల ఆంజనేయులుగౌడ్, మూల రవి, గొలుసుల ఎల్లయ్య, పంపర మల్లేశం, కొండబోయిన రాజు, చిన్నబోయిన రాజు, మేదరి రామచంద్రం, శీలం కొండల్ రెడ్డి, బండ రాములు ఎన్నికయ్యారు.



# యాదవహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కావటి భాస్కర్

**రఘునాథపల్లి, జనవరి 16 ప్రభాతవార్త :**

యాదవ హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రఘునాథపల్లి మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి భాస్కర్ యాదవ్‌ను నియమిస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకలరాములు యాదవ్ నియామక పత్రాన్ని హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం భాస్కర్‌కు అందించారు. ఈసందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ తనపైఎంతో నమ్మకంతో యాదవహక్కుల కొరకు పోరాడే బాధ్యతను అప్పగించిన యాదవహక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్‌కు, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీ మోహన్‌యాదవ్‌కు, యాదవహక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా యాదవహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగాఎన్నికైన కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు భాస్కర్‌ను అభినందించారు.




# ప్రజాపాలన సర్వే అందరూ వినియోగించుకోవాలి

## -కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్

**తరిగొప్పుల, జనవరి 16 ప్రభాతవార్త :**

ఈనెల 16 నుండి 20 తేదీ వరకు మండలంలోని అన్నిగ్రామాలలో సర్వే చేయడం జరుగుతుందని, కావున ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు అధికారులతో ఈ యొక్క సర్వేలో పాల్గొని ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి యొక్క పథకాన్ని ప్రజలకు అందజేయాలని,



ప్రజలుఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, కొత్తరేషన్ కార్డ్స్ ఈ పథకాలకు సంబంధించి తగిన పత్రాలు ప్రజలు అందుబాటులో ఉండేలా చూసుకోని, కొత్త రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని కోరారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# జూదరులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## - రూ.50వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**పాలకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని జూదరుల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 50వేలనగదు తో పాటు ఏడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జూదరులతోపాటు వస్తువులు, నగదును పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అప్పగించారు. సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరుగగా సుమారు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూపాయి బిళ్ళతో బొమ్మ బొరుసు రూపంలో పెద్ద మొత్తంలో నగదు పెట్టి ఆడుతున్నట్లు తెలుస్తోంది. పూర్తివివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఈనెల 20వ తేదీన ఐ.టి.ఐ. అప్రెంటిస్ మేళా

**జనగామ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లో అప్రెంటిస్ షిప్ కొరకు ఐ.టి.ఐ. చదివి 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అర్హులని, ఈనెల 20వ తేదీన ఆలేరు ఐ.టి.ఐ.లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే మేళాలో 8కంపెనీలు పాల్గొంటున్నందున అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ తెలిపారు. అప్రెంటిస్ షిప్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటాతోపాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అసలు, నకల్‌లతో ఐ.టి.ఐ., మంత్రపురి రోడ్, ఆలేరులో జరిగే మేళాలో పాల్గొనవాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9866843920ను రిజిస్ట్రేషన్ లింక్: హోం అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ పోర్టల్ కాండిడేట్ రిజిస్ట్రేషన్ సంప్రదించాలన్నారు.

# బీద ఆర్యవైశ్యురాలు అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

**జనగామ టౌన్, జనవరి 16 ప్రభాతవార్త :**

జనగామ పట్టణ గిర్నిగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్న బజ్జూరి సరోజన అనారోగ్యంతో మృతి చెందారు. వీరి ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉందని తెలిసిన వెంటనే ఐవీఎఫ్ జనగామ జిల్లా గ్రూప్ ద్వారా పలువురు ఆర్యవైశ్య మిత్రులసహాయ సహకారాలతో వారికుటుంబానికి దాదాపు రూ. 25వేలు సరోజినమ్మ దహన సంస్కారాల కార్యక్రమాల కొరకై వారి కుటుంబానికి అందించారు. అనంతరం సరోజనమ్మ భౌతికకాయానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బీజ్జాల నవీన్‌కుమార్ గుప్తా, కార్యదర్శి షరవిరాల ఉపేందర్, కోశాధికారి రాపాక విజయ్, లైన్స్ క్లబ్‌ఆఫ్ జనగాం డైమండ్స్ అధ్యక్షులు గోడిశాల శివరామకృష్ణ, ఐవీఎఫ్ జనగామ పట్టణ సహాయ కార్యదర్శి గట్టు శ్రీనివాస్ ఐవిఎఫ్ సలహాదారులు మాశెట్టి వెంకన్న, ఐవీఎఫ్ యువజన విభాగం నాయకులు నాగమళ్ళ సంతోష్ కొత్తపెల్లి దనసాగర్ కొత్తపల్లి సుధాకర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## భాదిత కుటుంబాలకు దాతల చేయూత

చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు దాతలు చేయూతనందించారు. చెన్నారావుపేట గ్రామంలో చిరుతం సంపత్ అతని కుమారుడు, చిరుతం సాయిరామ్‌లు ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సంపత్‌తో పాటు పదో తరగతి చదివిన మిత్రులు మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా రూ.20500 అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తాళ్ల సునిల్, చెరుపల్లి రాజు, సదిరం రాజు, వీరభద్రయ్య, ఎడ్ల కుమారస్వామి, రాజేందర్, సురేందర్‌రెడ్డి, సంతోష్, మాధవి తదితరులు ఉన్నారు. అలాగే చెన్నారావుపేటలోని నెంబర్ వన్ కాలనీలో బిఆర్ఎస్ మండల యువనాయకుడు జంగిలి కొమ్మాలు, పసునూరి ఎల్లమ్మలు ఇటీవలనే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, సహకారంతో ఒక్కో కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ గ్రామధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సాదునర్సింగరావు తదితరులు ఉన్నారు.

**-ఖాదర్‌పేటలో....**

కాగా మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన మోడల్ పాఠశాల వైస్ చైర్మన్ గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రూపాయలు 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం మహేందర్, ఎరుకల రాజ్‌కుమార్, తోట రమేష్, సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, పెండ్లి రాజశేఖర్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామి పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 12వేలు ఇవ్వాలి

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

ఉపాధిహామి పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 12వేల రూపాయలు ఇవ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వివిధ రకమైన ఆంక్షలు పెట్టి పేదలకు 12వేలు తగ్గించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఉపాధి లేని వారే కార్డును కలిగి ఉన్నారని అట్టి కార్డు ఉన్న వారికి భూమి ఉన్నదని అదేవిధంగా పని చేయలేదని 12వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొన్ని అనారోగ్య కారణాల వల్ల పనికి పోకుంటే వారు అనర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఐదు గుంటలు, 10గుంటలు, 20 గుంటలు భూమి ఉన్న వారు ఎలా అనర్హులు అవుతారని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉపాధిహామి పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతె జైపాల్‌రెడ్డి, కొమ్మల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్న, కదారి కుమారస్వామి, జర్పుల వీరన్న, కందుల రాజిరెడ్డి, అల్లి రవి, పత్రి కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తురు రమేష్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### -పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి ఎంఆర్వో రాజేష్‌ని కలిసి వినతిపత్రాన్ని అందించారు. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబర్ 111లోని ప్రభుత్వ భూమి సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్ర కోత మిల్లును ఏర్పాటు చేసుకొని చుట్టు పరారీ గోడను నిర్మాణం చేసుకోవడం జరిగిందని ఆక్రమానికి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రభుత్వం సాధించడం



చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మల్లంపల్లి రోడ్డులో అక్రమంగా నిర్మించాలి సత్యం ఫంక్షన్‌హాల్. ఖానాపురం రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించాలని ఫంక్షన్‌హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములుగా గుర్తించి అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం అభినందనీయం

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు మట్లపల్లి సోమేశ్వర్‌కు తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం అభినందనీయమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. గురువారం కామర్స్ అధ్యాపకులు సోమేశ్వర్‌కు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా 1986-87లో పదవ తరగతి(కంబాలపల్లి) మిత్ర బృందం స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నర్సంపేటలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డు రావడం అభినందనీయమని, భవ్యస్తులో అనేక అవార్డులు సాధించాలి అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి ఉన్నత స్థానంకి ఎదిగినందుకు మాకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మేకల కృష్ణయ్య, బొక్క వెంకటరెడ్డి, నెలకుర్తి ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ బైరి సత్యనారాయణ, కందాల సత్యనారాయణ, కమలాకర్‌లు పాల్గొన్నారు.




## జడ్పి సీఈవో చేతుల మీదుగా ఆర్‌టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి చేతుల మీదుగా గురువారం ఆర్టీఐ సంస్థ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005కు సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం సీఈవో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో ముందుండాలన్నారు. ఆర్టీఐ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, ఎంపిడిఓ శ్రీవాణి, సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్, వర్ధన్నపేట డివిజన్ అధ్యక్షులు ఎద్దు రాహుల్, సంతోష్, తదితరులు ఉన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మహిళలకు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని గ్రామైక్య మహిళ సంఘాల సభ్యులతో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, సఖి వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ కేసు వార్కర్‌లు




తిరుమల, స్వప్న మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు, మహిళల బాలికల హక్కుల చట్టాం విస్కో చట్టం, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 181, 1098, 14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు శ్రీలత, మంజుల, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇరుమడితో శబరిమలై

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

పట్టణం యందు శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ గుమస్తా దేశిరాము ఇరుమడి స్వీకరించగా అర్చకులు దేవి బృందం చే ఇరుమడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలుదేరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కోశాధికారి దొడ్డ రవీందర్‌గుప్తా, దోమకుంట్ల సదానందం, బండారుపల్లి చెంచారావు, మడ్డపెల్లి రామ్‌చందర్‌రెడ్డి, పాముల వెంకన్న, కన్నయ్య, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కుందూరుపల్లిలో సర్వే ప్రక్రియ పరిశీలన**

*గణపురం జనవరి 16 ప్రభాతవార్త*



పథకాల అమలుకు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే సరళిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కుందూరుపల్లి గ్రామంలో సర్వే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపి కనాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు.16 నుండి 20 వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, పంచాయితీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ పైర్ యూత్ అధ్యక్షులుగా మాడగాని నరేష్ గౌడ్

*రేగొండ, జనవరి 16 ప్రభాతవార్త :*



ఇన్స్ పైర్ యూత్ అధ్యక్షులుగా మాడగాని నరేష్ గౌడ్ నియంమితులైనట్లు మాజీ అధ్యక్షులు తడక శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఇన్స్ పైర్ యూత్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా మాడగాని నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎంజాల శివ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాడగాని నరేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇకనుండి కూడా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. నా మీద ఉన్న నమ్మకంతో నాకు పదవి అప్పగించిన యూత్ సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎంజాల అనిల్, మోటపోతుల నాగరాజు గౌడ్, గండి సుమన్, ఎంజాల బిక్షపతి, మాడగాని సురేష్, గండి నరేష్, మాడగాని విజయ్, బైరగాని రామకృష్ణ, మల్లెబోయిన శ్రీకాంత్, తాళ్లపల్లి రాజు, మడగని శివ, వెన్నల రాజు, తడక నవీన్, బొడ్డు రాము తది తరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు

*గణపురం జనవరి 16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## అధిక స్నేహితులతోనే మిక్కిలి ఆయుష్షు

**ఆత్మీయ సమ్మేళనంలో కాకతీయ గురుకుల విద్యార్థులు**

*రేగొండ, జనవరి 16 ప్రభాతవార్త :*



మానవుడి ఆరోగ్యవంతమైన జీవితానికి స్నేహం ఎంతగానో దోహదపడుతుందని కాకతీయ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాకతీయ గురుకుల విద్యాలయంలో 20092010 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువులు నరసయ్య, జానీ, రజనీకర్, రమేష్, ప్రభాకర్, రజినీకర్, కోటి, సందీప్ లు హాజరై విద్యార్థులకు భవిష్యత్ గురించి ఉపన్యాసమిచ్చారు. విద్యార్థులు తమ విద్యా సంవత్సరంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠశాలతో ఉన్న అనుభూతులను స్మరించుకుంటూ తాము జీవితంలో ఎదిగిన విధానాన్ని గురించి ముచ్చటించారు. జీవితంలో తమకు ఎదురైనా ఒడిదొడుకులను, కష్టసుఖాలను పాలుపంచుకున్నారు. జ్ఞాపకాలను స్మరించుకుంటూ కన్నీటి చివరిగా ఆత్మీయతను పంచుకుంటూ కార్యక్రమానికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా చైర్మన్ గా ఏకు రవీందర్

*చిట్యాల, జనవరి 15 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ చైర్మన్ గా మండలం లో గోపాలపురం గ్రామానికి చెందిన ఏకు రవీందర్ ను నియమించారు. ఈ మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జయశంకర్ వార్త

## అడిచర్లకు కూచిపూడిలో బంగారు పతకం


*కోల్‌బెల్ట్, జనవరి16, ప్రభాతవార్త*



కోలిండియా స్థాయి కల్చరల్ పోటీలలో భూపాలపల్లికి చెందిన కళాకారుడు అడిచర్ల శ్రీనివాస్ బంగారు పతకంను సాధించాడు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఈసిఐఎల్ కంపనీ అసోంసోల్‌లో జరుగుతున్న కోలిండియా స్థాయి సాంస్కృతిక పోటీలలో భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనికి చెందిన జనరల్ మజ్దూర్ అడిచర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో గోల్డ్ మెడల్ సాధించాడు. అదే విధంగా జానపద గ్రూప్ డాన్స్‌లో భూపాలపల్లి కళాకారులు అడిచర్ల శ్రీనివాస్, ఎం కేశవులు, యు సురేష్, జి రవి, బి రాజ్‌కుమార్, జే నరేష్, అర్ విజయ్‌కుమార్‌లు తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌ను కైవసం చేసుకున్నారు. భూపాలపల్లికి చెందిన కళాకారులు బంగారు, బ్రాంజ్ మెడల్ సాధించటం పట్ల జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి అభినందనలు తెలిపారు. కోలిండియా స్థాయిలో బహుమతులు సాధించటం భూపాలపల్లి ఏరియాకు గర్వకారణమని అన్నారు.

## ఐఎన్‌టియుసి డిప్యూటి జనరల్ సెక్రటరీగా వేణుగోపాల్ యాదవ్

*కోల్‌బెల్ట్, జనవరి16, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు చెందిన వేణుగోపాల్ యాదవ్‌ను ఐఎన్‌టియుసి డిప్యూటి జనరల్ సెక్రటరీగా నియమిస్తూ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియాకపు ఉత్తర్వులు అందుకున్నారు. తనను నియామకం చేసిన మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌కు హృదయ పూర్వకంగా దన్యవాదములు తెలుపుతున్నట్లు తెలిపారు.

## ప్రమోషన్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి

*కోల్‌బెల్ట్, జనవరి16, ప్రభాతవార్త*

డిప్లొమా హోల్డర్‌లకు ఎటువంటి ప్రమోషన్ నష్టపోకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఏరియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి కోరారు. ఈనెల 23న అన్ని ఏరియాల్లో ఎంవిటీసీలలో డిప్లొమా హోల్డం లకు వెబ్ ఆప్షన్‌లో ఒకే రోజు డ్యూటిలో జాయిన్ ఐన వారికి సంవత్సరం లేటుగా కంపనీ సర్క్యులర్‌ను పంపించిందన్నారు. దీంతో చాలా మంది ప్రమోషన్ నష్టపోయే అవకాశం ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులు ప్రమోషన్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెండింగ్ పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



భూపాలపల్లి నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తి చేసి రైతులకు సాగునీరు, త్రాగునీటి అవసరాలను తీర్చాలని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కోరారు. క్యాంపు కార్యాలయంలో గురువారం ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలను రూపొందించాలని కోరారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారంకు అవసరమైన ఎస్టిమెట్‌లను సిద్దం చేసి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎస్సారెస్పీ డీబీఎం 38, 31, 16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువల్లో పెరుకుపోయిన సీల్ట్‌ను తొలగించాలని అధికారులకు ఎంఎల్ఎ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల ఆరోగ్య రక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

*మహబూబాబాద్,జనవరి16,(ప్రభాతవార్త):*

పేద ప్రజల ఆరోగ్య రక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 50లక్షల నిధులతో మంజూరైన 10పడకల డయాలసిస్ సెంటర్, ఎన్‌సిడి హాస్పిటల్‌ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా మార్చురిలో ఫ్రీజర్ బాక్సు సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని ఏమాత్రం వారిని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందుతుందన్నారు. జిల్లాలోని నాలుగైదు తండాలకు ఒక కిడ్నీ పేషంట్ ఉన్నారని వారు గతంలో మూడు,నాలుగు రోజులకు ఒకసారి



వరంగల్‌కు వెళ్లి వచ్చేవారని ఇప్పుడు ఆ సమస్య లేదని మహబూబాబాద్‌లోని డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు స్వీట్స్‌ను తినడం తగ్గించుకోవాలని, పాలిష్ చేయని బియ్యాన్ని తీసుకోవాలని తద్వారా ఎలాంటి వ్యాధులు రావని తెలిపారు. గతంలో మన పూర్వికులు కుండలో వంటలు వండుకొని తినేవారిని వారికి ఏ సమస్య వచ్చేది కాదని ఇప్పుడు మన అలవాట్లే మన అనారోగ్యానికి కారణం అవుతున్నాయన్నారు. కిడ్నీ సంబందిత వ్యాదితో బాధపడుతున్న పేద ప్రజల కోసం 10పడకల డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషకరం అన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌సిడి హాస్పిటల్ ఏర్పాటుకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. దీంతో పాటు హాస్పిటల్‌కు వచ్చే ప్రజల ఆరోగ్య విషయంలో, వైద్యసేవల విషయంలో ఏమాత్రం అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డియంహెచ్‌వో మురళీధర్, ఆర్.ఎం జగదీశ్వర్, డాక్టర్ వెంకట్, విప్లవ్, మహబూబాబాద్ మార్కెట్ వైస్‌చైర్మన్ మదన్‌లోయ, బోనగిరి గంగాధర్, వార్డు కౌన్సిలర్లు, డిసిసి ఉపాధ్యక్షులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*మహబూబాబాద్ రూరల్,జనవరి16,(ప్రభాతవార్త):*



తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆడిటోరియంలో నూతన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు శాఖ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత తెలిపారు. గురువారం సంఘం కార్యాలయంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన ఉపాధ్యాయ బృందం ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ మంచ శ్రీశైలం, జిల్లా బాధ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాజు, అంజయ్య, సదయ్య, కార్తీక్, మురళి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను హతమార్చి పూడ్చిపెట్టిన కుటుంబ సభ్యులు

### -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

*మహబూబాబాద్ టౌన్,జనవరి16,(ప్రభాతవార్త):*



వివాహితను కుటుంబ సభ్యులు హతమార్చి పూడ్చిపెట్టిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని సిగ్నల్ కాలనీలో ఓ ఇంట్లో కిరాయికి ఉంటున్న కుటుంబం సభ్యులు గత మూడు రోజుల క్రితం ఇంట్లో ఉన్న కోడలు నాగమణి(35)ని అత్త కాటి లక్ష్మి, మామ కాటి రాములు, ఆడపడుచు దుర్గ, భర్త గోపిలు హతమార్చి ఇంట్లోనే గొయ్యి త్రవ్వి పూడ్చిపెట్టారు. పూడ్చిపెట్టిన స్థలాన్ని చదును చేసి ఎవరికి అనుమానం రాకుండా ముగ్గు వేశారు. వాసన రావడంతో స్థానికులు పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీశారు. పూర్తి తెలియాల్సి ఉంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మహబూబాబాద్ టౌన్,జనవరి16,(ప్రభాతవార్త):*






మహబూబాబాద్ పట్టణంలోని సమైక్య డిగ్రీ కళాశాలలో గురువారం 2007-2010 మధ్య డిగ్రీ చదివిన వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని వారి కష్టసుఖాలు పంచుకున్నారు. నాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కమటం రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగరాజు, మహేష్, మహేందర్, సతీష్, భవిత, రాజేశ్వరి, శ్వేత, నిరోష, మాధవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలి

*బయ్యారం,జనవరి16,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 19న జరుగబోయే మానుకోట ఉద్యమకారుల గౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల బుచ్చిరెడ్డి కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రం శివారు అనంతారం వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి మానుకోట అమరవీరుల స్థూపం వరకు ఉదయం 10గంటలకు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను తెలంగాణ గడ్డమీద కాలుపెడితే మానుకోట రాళ్ల రుచిచూపించిన నాటి తెలంగాణ ఉద్యమకారులు అంతా ఐక్యంగా ఆత్మగౌరవం, సంక్షేమం కోసం మానుకోటకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల నూతన ఫోరం ఎన్నిక జరుగగా బయ్యారం మండల అధ్యక్షునిగా నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటయ్య, అడిదేల వీరభద్రం, ప్రధాన కార్యదర్శిగా వన్నం రామారావు, కార్యదర్శిగా కాడబోయిన వెంకన్న, కోశాధికారిగా కసం ఉప్పల్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా రెంటాల బుచ్చిరెడ్డి, రామగిరి బిక్షం, కార్యవర్గ సభ్యులుగా గుండాల శ్రీనివాస్, జల్లిపెల్లి పుల్లయ్య, నరాల యాకయ్య, దార నవీన్, కుక్కల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*మహబూబాబాద్,జనవరి16,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సీరోలు మండలం కొత్తతండా, సాదు తండా, మన్నెగూడెం గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు వాంకుడోతు సేవియా, ఆంగోతు బిచ్చు, బానోత్ సంతోష్, ఆంగోతు భద్రమ్మ, పుట్ట నాగరాజులపై కేసులు నమోదు చేసి 21లీటర్ల సారాయిని, 25కేజిల బెల్లం, 5కేజిల అలంను స్వాదీనం చేసుకొని 1000లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నిందితులను సీరోలు తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, మౌనిక, డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై కిరిటి, సిబ్బంది పాల్గొన్నారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్ రూరల్,జనవరి16,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత యేడాది పదోవతరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా 12వ స్థానంలో ఉందని ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులందరూ నూటికి నూరుశాతం ఉత్తీర్ణులు అవుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళిక ద్వారా అంకితభావంతో కృషిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఇటీవల కాలంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు, నూతన పోస్టింగులు ఇవ్వడం జరిగిందని రాబోయే రోజుల్లో విద్యారంగ సమ్మల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, సమ్మెట వెంకటేశ్వర్లు, మందుల శ్రీరాములు, వాంకుడోతు బాలాజి, వెంకటేశ్వరరావు, రవికుమార్, యాదగిరి, రాందాస్, ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఎం.డి ఫరూక్, వాహిద్, పూజారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*మరిపెడ,జనవరి16,(ప్రభాతవార్త):*

మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన పెద్దగండి రామనాథం గుండెపోటుతో గురువారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అధైర్యపడొద్దని టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రఘు, సాయిబాబా, అంబరీష, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తాచాటిన గుండెపూడి క్రీడాకారులు

*మరిపెడ,జనవరి16,(ప్రభాతవార్త):*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లాలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కబడ్డీ, క్యారం పోటీల్లో మరిపెడ మండలం గుండెపూడి గ్రామానికి చెందిన భయ్య పిచ్చయ్య, బోడపట్ల శివ, తరుణ్‌లు మొదటి బహుమతి సాధించగా, బొడపట్ల సాయికిరణ్, రేణులు రెండవ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా వారిని గుండెపూడి గ్రామ ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో వారు జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమాలు అందించాలి : కలెక్టర్

నర్సింహులపేట,జనవరి 16, (ప్రభాతవార్త)
అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమాలు అందించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ముంగిమడుగు గ్రామాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో చేస్తున్న విధానంను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 26 నుండి నాలుగు కొత్తపథకాలు అమలు చేయనున్న క్రమంలో అర్హుల జాబితాను ఇంటింటా క్షుణంగా పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభల్లో ఇందిరమ్మ గ్రామకమిటీలను బాగస్వాములు చేయాలని, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని ఏలాంటి తప్పులు లేకుండా



లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి, మండల ప్రత్యేక అధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నిర్మల, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ మాదవి, ఎంఏఓ వినయ్, ఎంపిఓ యాకయ్య పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతకుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిన్నగూడూరు,జనవరి16,(ప్రభాతవార్త)



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవోజితండాకు చెందిన జర్పుల దేవుల సతీమణి చక్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జర్పుల బాలాజి, డి.ఎస్ హరిలు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

చిన్నగూడూరు, జనవరి 16, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ సంక్షేమ పథకాల సర్వే గురువారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో జరుగుతుండగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఈ నెల 26 నుండి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల జారి పథకాలను అమలు చేయనునన్నట్లు తెలిపారు. ఈ పథకాలకు ధరఖాస్తులను సర్వే బృందం పరిశీలించనుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలు ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు మహబూబ్‌అలీ, వివిధ గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే

నెల్లికుదురు,జనవరి 16, (ప్రభాతవార్త)
పేదల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వమని, ఇందిరమ్మ అంటేనే పేద ప్రజలకు ఓ నమ్మకం, భరోసా అని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోని స్థలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా అందరికి తెలిసే విధంగా మొదటగా ముగ్గుపోసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో బాగంగా నిరుపేదలకు పక్కా ఇల్లు, ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టించి ఇస్తామన్నా మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి, అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారిగా మొదట ఇంటిస్థలం ఉన్న వారందరికి బిసిలైతే రూ.5లక్షలు, ఎస్సీ,ఎస్టీలైతే రూ.6లక్షలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి పక్షాల మాటలు విని ఎవ్వరు అపోహలకు పోవద్దని, అధైర్య పడోద్దని కట్టుకునే వారందరికి ఇల్లు వస్తుందని, మధ్య వర్తులను నమ్మొద్దని నమ్మి డబ్బులివొవ్వద్దని, ఎవ్వరైనా డబ్బులు అడిగితే దయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్‌నెంబర్ 8328473007కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ రాజు, ఎంపిడిఓ బాలరాజు, ఎంపిఓ పద్మ నాయకులు జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, మాజీ వైస్‌ఎంపిపి జెల్ల వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.



## యువజన సంఘాలు విలీనం చరిత్రయే

గార్ల, జనవరి16 (ప్రభాతవార్త:




ప్రగతిశీల యువజన మహబూబాబాద్ జిల్లా కమిటిలు విలీనం కావడం చరిత్రను సృష్టించినట్లేనని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం, రాష్ట్ర నాయకులు సిహెచ్ గణేష్ అన్నారు. గురువారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటిల విలీన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతు దేశంలో కులం, మతం, డబ్బు దేశ రాజకీయాలను శాసిస్తున్నాయని, అనేక సవాళ్ళు మనముందున్నాయని యువకులను నిరంతరం చైతన్యం చేస్తు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. 70యేండ్ల కాలంలో పాలకులు మారుతున్నా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కోటిఆశలతో ఎదురుచూస్తున్నా టిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ఏలాంటి మార్పులు లేవని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో మద్యం షాపులకు అనుమతులు ఇచ్చి యువత ఆలోచింప చేయకుండా తాగుడుకు బానిసలయ్యేలా అందుబాటులోకి మద్యం దుకాణాలు తీసుకరావడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పివైఎల్ జిల్లా నూతన కమిటిని ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సామ పావయ్య, బట్టు చైతన్య, ఉపాధ్యక్షులుగా బండి ప్రభాకర్, గౌనిభద్రయ్య, చందు, వీరన్న, సాంబరాజు, సహాయ కార్యదర్శులుగా ఇర్పరవి, ఇరు అనిల్, కరుణాకర్, భరత్, కోశాధికారిగా గుడిబోయిన రమేష్, 21మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## రాములమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల, జనవరి16 (ప్రభాతవార్త:
దోపిడి లేని సమసమాజం కోసం పోరాడిన రాములమ్మ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని వాటి సాధనకోసం కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గురువారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎన్డి సీనియర్ నాయకురాలు ఇమ్మడి రాములమ్మ సంతాప సభలో ఆయన పాల్గొని నాయకులతో కలిసి రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. గత 45యేండ్లుగా గ్రామస్థాయిలో మండల పూర్వఅధ్యక్షురాలిగా పనిచేస్తు నాటుకూలి రేట్లు పెంచాలని పోరాడుతూనే గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు వాటర్‌ట్యాంకు నిర్మించాలని పోరాటంతో ట్యాంకు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఆనాటి ఇల్లందు శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య హయాంలో ఆయన కోటలో గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలందరికి ఎక్కువ మొత్తంలో ఇండ్లు మంజూరు చేసిన ఘనత ఆమకే చెందుతుందని అన్నారు. ఆనాడు ఆమె పోరాటాలు వందలాది ప్రజలను కదిలించిన ఘనత, పోరాటాలను, ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సాధనకోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్డి రాష్ట్రనాయకులు బందారు ఐలయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, ఎన్డి జిల్లా నాయకులు జి.సక్రు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామస్తులు రావుల శ్రీనివాస్, ఇమ్మడి గోవిందు, ఇర్పరవి, భద్రయ్య, వెంకన్న, వీరభద్రం, సిహెచ్ గణేష్, పెంటయ్య, గోళ్ళ మాధవరావు, వెంకన్న, జనార్ధన్, తదితరులున్నారు.

## వ్యవసాయ యోగ్యంలేని భూములను గుర్తించాలి

నర్సింహులపేట,జనవరి 16, (ప్రభాతవార్త)



రైతు భరోసా కార్యక్రమంలో బాగంగా పంటలు సాగుచేయని వ్యవసాయ యోగ్యంగానీ భూములను గుర్తించాలని సిబ్బందికి వ్యవసాయ జిల్లా అధికారి నిర్మల ఆదేశించారు. గురువారం మండలంలోని సర్వేను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ...లబ్ధిదారులను గుర్తించేటప్పుడు నిజమైన లబ్ధిదారులకు నష్టం జరుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్, ఏఈఓ వినయ్, శరత్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందచేత

నెల్లికుదురు,జనవరి 16, (ప్రభాతవార్త)



మండలంలోని నైనాల గ్రామంలో పెరుమాండ్ల జగన్నాధం జ్ఞాపకార్ధం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 44సంవత్సరాలుగా గాయిత్రీ గ్రానైట్సు సహకారంతో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల వలనే ఈ సంవత్సరం 14,15తేదిల్లో కార్యక్రమాలు నిర్వహించి, 15న గెలుపొందిన విజేతలకు ప్రత్యేక ఆహ్వానితులచే బహుమతులు అందచేసినట్లు జగన్నాధం కుమారుడు పెరుమాండ్ల తిలక్‌బాబు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి అధ్యక్షులుగా సిపిఎం గ్రామపార్టీ అధ్యక్షులు బాణాల యాకయ్య, ముఖ్య అతిధిగా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి, మాజీ జడ్పిటిసి ఎచ్ వెంకటేశ్వర్లు అతిథులుగా కొత్త జ్యోత్స్నప్రియ, బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, సిపిఐ గ్రామ కార్యదర్శి చిర్ర సత్యనారాయణ, మోపా అధ్యక్షులు తోట రమేష్, యాసం యాకయ్య, పెరుమాండ్ల ఉపేందర్‌లు పాల్గొని నిర్వాహకులు తిలక్‌బాబు శాలువాతో సన్మానించిన అనంతరం ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి అడప మహేశ్వరీ, ఏర్పుల శిరిషలకు ప్రత్యేక బహుమతి చెదుపాక మనీష, 10వ తరగతిలో మెరిట్ సాధించిన తోట అశ్వని, ద్వితీయ ఆకుల దీక్షిత్, ఇంటర్‌లో పెరుమాండ్ల వర్షిణి, నిమ్మలకంటి కావ్య, ఎండ్లబండ్ల అలంకరణలో ఆకుల ప్రవీణ్, ఉత్తమ రైతు తోట కిరణ్, ఆకుల ఎల్లయ్యలతోపాటు పలువురికి బహుమతులు అందచేసినట్లు తెలిపారు.

## ఊట్ల గ్రామాన్ని సందర్శించిన హుసేన్‌నాయక్

**గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని ఊట్ల గిరిజన గ్రామాన్ని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి గ్రామస్తులకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గ్రామపంచాయతి భవన నిర్మాణం కొరకు స్థల సేకరణ చేసి భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా గ్రామస్తులు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ప్రత్యేకించి గ్రామంలో గిరిజనులకు ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీసారు. హక్కుపత్రాలు కలిగి ఉన్న రైతులకు కొందరికి బ్యాంకుల నుండి పంట రుణాలు అందడం లేదని హుసేన్‌నాయక్ ధృష్టికి తెచ్చారు. వీటిన్నంటిపై సానుకూలంగా స్పందించిన హుసేన్‌నాయక్ సమస్యల పరిష్కారం కొరకు అవసరమైన చర్యలు చేపడతామని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. హుసేన్‌నాయక్ వెంట మండలానికి చెందిన బిజెపి నాయకులు పలువురు ఈ గ్రామ సందర్శనలో పాల్గొన్నారు.



## కనుమ గ్యాంగ్ సంక్రాంతి సంబురాలు

**కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త**

కేసముద్రంకు చెందిన కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బాల్య స్నేహితులు 18 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్రాంతి సంబురాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన మహిళలకు పది మందికి పట్టు చీరలు, మరో ఆరుగురికి కన్సోలేషన్ బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా గురువారం కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ సంక్రాంతి సంబురాల నిర్వహణకు తమకు అన్ని విధాలుగా సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మనసంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగలను కాపాడుకోవాలనే సదుద్దేశ్యంతో కనుమ గ్యాంగ్ ఈ వేడుకలు నిర్వహించిదని సంస్థ అధ్యక్షుడు మాసాడి అశోక్ అన్నారు. సభ్యుల సహకారంతోనే బహుమతులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారిని శాలువాలతో సన్మానించారు. సమావేశానంతరం ఒగ్గు కళాకారులు ఇచ్చిన ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రఘోత్తంరెడ్డి, సంకపల్లి జనార్ధన్‌రెడ్డి, కముటం శ్రీనివాస్, కాటం సుజిత్‌రెడ్డిలతో పాటు కనుమ సభ్యులు పాల్గొన్నారు.



## ముగిసిన క్రీడోత్సవాలు

**కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా అక్కడి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలు గురువారం ముగిసాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ క్రీడల నిర్వహణతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కబడ్డీ విజేతగా గాంధీనగర్ టీం నిలవగా ద్వితీయస్థానంలో తాళ్లపూసపల్లి టీం నిలిచింది. మొదిటి బహుమతిగా రూ.10వేల నగదును ఎస్‌కెఎస్ అకాడమీ అధినేత బలవంతుల సాయిరాజ్ ట్రోఫీ సాధించిన క్రీడాకారులకు అందజేసారు. ద్వితీయ బహుమతిగా గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు బండి శ్రీను రూ.5వేలు క్రీడాకారులకు అందజేసారు. ఈ క్రీడోత్సవాలు ముగింపు కార్యక్రమంలో గొర్రె వెంకన్న, ఎం సుధాకర్, ఆర్ రాములు, కె వెంకన్న, జి వెంకన్న, యూత్ కమిటీ సభ్యులు వి రాజేందర్, వి శ్రావణ్, వి సురేందర్, ఎం మునేష్, వంశీ, ఎస్ సుభాస్, నరేష్, వేణు, మనోజ్, సాయి ,రాహుల్ పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

**హసన్ పర్తి, జనవరి 16, ప్రభాతవార్త.**

హసన్ పర్తి నుంచి దొంగతనంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. సిఐ చేరాలు, ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాలు ప్రకారం, గురువారం స్థానికంగా చేపట్టిన పెట్రోలింగ్ లో పోలీస్ కానిస్టేబుల్ ఎం. నందమాచారి, యు. విద్యాసాగర్, పి నాగరాజు లు చేపట్టిన తనికెల్లో హసన్ పర్తి పద్మశాలి కాలనీ సమీపంలో అనుమానస్పదంగా వెళుతున్న లేలాండ్( బడా దోస్త్) వెహికల్ నంబర్( టిఎస్ 24, టి ఏ 0133) తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 70 ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపిన పిడిఎఫ్ దొరికినట్లు వారు తెలిపారు. సుమారు 30 కింటన్లు, 75 వేల రూపాయల విలువచేసే పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు వారు తెలిపారు. వెహికల్ నడుపుతున్న డ్రైవర్ పల్లపు రాజు తండ్రి సమ్మయ్య హసన్ పర్తి డివిజన్ కు చెందిన వాడిగా గుర్తించారు. డ్రైవర్ను వివరాలను అడుగ గా వివిధ పద్ధతుల్లో 9 రూపాయల కిలో చొప్పున కొని మహారాష్ట్రలోని సిరోంచ లో 25 రూపాయలకు కిలో చొప్పున అమ్మడం జరుగుతుందని తెలిపాడు. డ్రైవర్ తో సహా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వెహికల్ ను సీ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ చేరాలు తెలిపాడు.



## బిజెపి మండల అధ్యక్షుడిగా తిరుపతి యాదవ్

**హసన్ పర్తి, జనవరి 16, ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడిగామండల కేంద్రం న కు చెందిన మారం తిరుపతి యాదవ్ ఎన్నికైనట్లు వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల అధికారి వేముల నరేందర్ తెలిపాడు.రాష్ట్ర బిజెపి సంస్థ గత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆదేశం మేరకు తిరుపతి యాదవ్ ఎన్నికైనట్లు ఆయన తెలిపాడు .సంస్థ గత ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎన్నికలు నిర్వహించారు. హసన్ పర్తి మండలకేంద్రం నాకు చెందిన మారం తిరుపతి యాదవ్ గతంలో 66వ డివిజన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆయన గతంలో జరిగిన వరంగల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ ,



లీలిది, వర్ధన్నపేట శాసన సభ, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికై కృషి చేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా నా ని య ా వ ు క వ ు న క ు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## హెచ్‌ఐవి నిర్ధారణ పరీక్షలు

**కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త**

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో మొబైల్ వ్యాన్ ద్వారా చేపట్టిన నిర్ధారణ పరీక్షల్లో భాగంగా గురువారం కేసముద్రంలోని సంత నిర్వహించే స్థలం వద్ద క్యాంపు పెట్టి టెస్టులు నిర్వహించినట్లు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలిగించేందుకు అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కేసముద్రంలో గురువారం మొబైల్ వ్యాన్ ద్వారా 63 నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుమారస్వామి, నాగేందర్‌బాబు, అవుట్‌రిచ్ వర్కర్లు వెంకన్న, రమాదేవి, సిబ్బంది సరోజన, చిట్టెమ్మ, జ్యోతి, యాకుబ్ పాల్గొన్నారు.



## కొండాపురంలో పొలంబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు

**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపురం గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. కొండాపురం గ్రామంలో రైతులు లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను గ్రామానికి పంపించి రైతుల సమస్యలను పరిష్కరించాలని చెప్పగా విద్యుత్ అధికారులు ఏడీ ఈ లక్ష్మయ్య, డీఈ తిరుపతి, ఏఈ హరిబాబు గ్రామంలోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు గ్రామంలో



నెలకొన్న లోవోల్టేజ్, లూజ్ వైరింగ్, కొత్త విద్యుత్ కనెక్షన్స్, అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్స్ అందించి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు గ్రామంలో ఉన్న సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని అలాగే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించబోయే సబ్ స్టేషన్ పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని అధికారులు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ నారాయణ, మాజీ ఎంపిటిసి జిల్లా మునీందర్, డ్యాగల కృష్ణ, కొండాపురం యువజన నాయకులు బైరబోయిన సురేష్, గుళ్ళపల్లి అశోక్, కల్తి వెంకటేశ్వర్లు, ఎండి. పాషా, ఈసం సుమన్, లైన్ ఇన్స్పెక్టర్ సాగర్, ఏఎల్ఎం రమేష్, విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్, గణేషన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎక్సైజ్ వాహనాల వేలం పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ

**పరకాల జనవరి 16 (ప్రభాత వార్త )**

పరకాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ శాఖ వరంగల్ రూరల్ అధికారి ఆదేశాల మేరకు శుక్ర వారం ఉదయం 11 గంటలకు పరకాల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వేలం జరుగుతుందని వెల్లడించారు. 50 శాతం చెల్లించి ఈ వేలంలో పాల్గొని వాహనాలను సొంతం చేసుకోవచ్చని సూచించారు.

# కనిపెంచితే కాదంటున్నాడు..!



**పెరిగి పెద్దయి తండ్రి గుండెల పై తన్నుతున్నాడు**
**ఆస్తి మొత్తం కాజేసి, తండ్రిని ఇంటి నుండి వెళ్లగొట్టిన వైనం..**
**చేసేది లేక పోలీసులను ఆశ్రయించిన వృద్ధుడు**
**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఘటన**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:**

కనిపెంచిన కన్న తండ్రిని ప్రబుద్ధుడు ఇప్పుడు కాదంటున్నాడు తల్లి నవమాసాలు మోసి పెంచితే తండ్రి పెరిగి పెద్దయి ప్రయోజకుడు అయ్యేవరకు తన భుజస్కందాలపై పెట్టుకుని ముందుకు నడిపిస్తారు అలాంటి తండ్రిని ఆస్తి మొత్తం కాజేసిన తర్వాత తన బాగోవులు చూడనంటూ ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టాడు చివరకు తన నానమ్మ మృతి చెంది అంత్యక్రియలు చేసేందుకు కూడా ఇంట్లోకి రానివ్వకుండా తన కర్కశాన్ని చూసి ఇంటి ముందు నుండే కార్యక్రమాలను చేసుకు వెళ్లాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు దీంతో చేసేదేమీ లేక మూడు సంవత్సరాల క్షోభ అనుభవించి ప్రస్తుతం ఆ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడు.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన గుజ్జుల రాజిరెడ్డి అనే వృద్ధుడు తన కుమారుడు గుజ్జుల వినయ్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన రాజిరెడ్డి 33 సంవత్సరాల క్రితం మైలారం గ్రామానికి చెందిన సుజాతను వివాహం చేసుకున్నాడు వారి ఇరువురి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె కుమారుడు వినయ్ రెడ్డి జన్మించారు అనంతరం ఐదు సంవత్సరాల తర్వాత రాజిరెడ్డి అదే గ్రామానికి చెందిన మరో మహిళను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు ఈ ప్రేమ వివాహం సైతం మొదటి భార్య సుజాతను ఒప్పించే పెళ్లి చేసుకుని దాదాపు అందరూ కలిసి 25 సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో సంసార జీవితాన్ని గడిపారు. రెండో వివాహం చేసుకున్న యశోదకు సైతం ఓ కుమార్తె జన్మించింది. ఈ రకంగా అందరు అన్యోన్యంగా ఉంటూ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు ఎంతో ఆనందంగా ఉన్నారు. కానీ వినయ్ రెడ్డి పెరిగి పెద్దయ్యాక తన తండ్రి పట్ల కర్కషత్వాన్ని ప్రదర్శించాడు. రాజిరెడ్డికి తన తాతల కాలం నుండి వస్తున్న దాదాపు 15 ఎకరాల భూమిని కాజయాలని తన తల్లి సుజాతతో కలిసి పక్కా ప్లాన్ రచించాడు. ఈ మేరకు పెద్ద కుమార్తె శ్రావణి పెండ్లి పూర్తయిన తర్వాత నా తండ్రిని బెదిరించి చంపేస్తానని చెప్పి చెప్పినట్టు వినకపోతే చిన్న కుమార్తెను చిన్న భార్యను సైతం చంపేస్తానని బెదిరించాడు. భూమి మొత్తం తన పేరిట చేయాలని వేధింపులకు దిగాడు. దీంతో తన చిన్న భార్యకు తెలియకుండా కొడుకు చంపేస్తా అనడంతో భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. వినయ్ రెడ్డి పేరున భూమి కాగానే రాజిరెడ్డిని , రాజిరెడ్డి తల్లి వనమ్మను రెండో భార్యను యశోదను, కుమార్తెను ఇంట్లో నుండి 2022 లో బయటకు పంపించాడు. కొడుకు భయంతో ఎన్ని రోజులపాటు భయపడిన ఆ తండ్రి , తన తల్లి అంత్యక్రియల కోసం రెండు నెలల క్రితం ఇంటికి వెళితే అవమానించి ఇంట్లో శవాన్ని వేయనీయకుండా బయట నుండే కార్యక్రమాలు చేయడంపై రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. చుట్టుప్రక్కల ప్రజలు అందరూ వచ్చి నచ్చ చెప్పిన తర్వాత కార్యక్రమాలు చేసుకున్నారు కానీ ఇంట్లోకి మాత్రం రానివ్వలేదు దీంతో మదనపడిన రాజిరెడ్డి ఎలాగైనా తన కుమారుడికి బుద్ధి చెప్పారని నిర్ణయించుకున్నాడు ఈ మేరకు వర్ధన్నపేట పోలీసులను వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2005 రెవెన్యూ చట్టం ప్రకారం తన బాగోవులు తన భార్య బాగోగులు చూసుకొని తన కుమారుడు వినయ్ రెడ్డి పట్ల చర్యలు తీసుకోవాలని తనను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టా పాస్బుక్ రద్దుచేసి తనపై చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు కుమారుడి పట్ల రక్షణ కల్పించాలని ఇటు పోలీసులను తనకు రెవెన్యూ చట్టం ప్రకారం తన భూమి తనకు చెందాలని వినతి పత్రాలు అందజేశాడు. తన తదనంతరం చట్ట ప్రకారం తన వారసులకు తన కుటుంబ సభ్యులకు ఈ భూమి చెందాలని అక్రమంగా బెదిరించి ఎక్కించుకున్న భూమిని అందరికీ చెందేలా చూడాలని కోరుతున్నాడు.

# రహదారుల విస్తరణకు అటవీ అనుమతులు మంజూరు చేయాలి...

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. రహదారుల విస్తరణ ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, రహదారుల విస్తరణ వల్ల అభివృద్ధితో పాటు ట్రాఫిక్ సమస్యలు సైతం తొలగిపోయి, ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానే దోహదపడుతాయని తెలిపారు. ప్రకృతిని రక్షించే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ రహదారుల విస్తరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, పంచాయితిరాజ్ ఈ.ఈ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**వైద్యులు-సిబ్బంది సమయపాలన పాటించాలి**
**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**పాలకుర్తి, జనవరి 16 ప్రభాతవార్త :**

ప్రభుత్వం వైద్యానికి పెద్దపీటవేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీబ్లాక్ ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ తదితర వివరాల రిజిస్టర్లును తనిఖీ చేసి, రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సక్రమంగా టెస్టులు నిర్వహించాలని, చికిత్స, మందులు సమయానికి అనుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్యకేంద్రంలో సరిపడా అన్నివసతులు, వైద్యపరికరాలు, ఔషధనిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యకేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా? అని ఆరా తీశారు. పౌష్టికాహారాన్ని సేవించాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బుపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే ఆసుపత్రికి వచ్చి, సరైన టెస్టులు చేయించుకొని, రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బయోటెక్నాలజీలో కిరణ్మయికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 16 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన జె. కిరణ్మయికి యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ కిరణ్మయి " స్టడీస్ ఆన్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆంటీ మైక్రోబయాల్ యాక్టివిటీ ఆఫ్ ఆక్టినోమైసెట్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ రిజోస్పియర్ సాయిల్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య పోడేటి శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. జమ్మికుంటకు చెందిన డాక్టర్ కిరణ్మయిని అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

# చెన్నారావుపేటలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

**-కనిపించని మండల పార్టీ అధ్యక్షుడు**

**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని బుధవారం రాత్రి ప్రారంభించారు. ప్రధాన రహదారి చెంతనే తొలిసారిగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ మేరకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మరింత భలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు నాయకులు అంతా సమిష్టిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**-కనిపించని మండల పార్టీ అధ్యక్షుడు....**

మండలంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. తొలి సారిగా ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవానికి మండల పార్టీ అధ్యక్షుడు లేకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా దామెరుప్పుల శేఖర్ ఎన్నికయ్యారు. మండల స్థాయిలో ఎలాంటి కార్యక్రమం అయినా అధ్యక్షుని ఆధ్వర్యంలో కొనసాగాల్సి ఉంటుంది. అలాంటిది అధ్యక్షులు లేకుండా కార్యాలయం ప్రారంభం కావడం బిజెపిలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డట్లు అయిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే పార్టీ పటిష్టం అవుతున్న క్రమంలో ఇలా వ్యవహరించడం మంచిది కాదన్నారు. దీనిపై అదిష్టానం స్పందించి సమన్వయం చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, వనపర్తి మల్లయ్య, సంగెం శంకర్, ఎర్ర రాజు, దుంకదువ్వ రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

